Reg. No. 1118. విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Monday, 20-9-43 No. 144

నేపిల్సు యుద్ధారంభము

సాలెర్నో ప్రదేశమునుండి జర్మను తిరోగమనము

లండను, సెప్టెంబరు 19:—

సాలెర్నోకు వాయవ్యమునగల నేపిల్సునగరముకొరకు యుద్ధము తీక్ష్ణముగా ప్రారంభము కానున్నది. అష్టమ బ్రిటిషుసైన్యము ఇందుకుగాను ముఖ్యస్థానములను ఆక్రమించుకొని సిద్ధముగా నున్నది.

నేపిల్సు యుద్ధము చాలా ఘోరముగా కొనసాగును. ఇరువైపులవారును గొప్ప సన్నాహములు చేసిరి.

సాలెర్నో ప్రదేశమున అమెరికనుసైన్యము జర్మనుసైన్యమును నెట్టుకొనుచు ముందుకుపోవుచున్నది. సాలెర్నోనుండి నేపిల్సుకు పోవు రోడుమార్గమున జర్మనుసైనికులు వెనుకకు తగ్గుచున్నారు.

సాలెర్నో ప్రదేశం

సాలెర్నో ప్రదేశమున సాలెర్నోకు 14 మైళ్ల ఆగ్నేయమున గల బాటిపాగ్లియా తమ వశమైనట్లు మిత్రమండలి ప్రకటనలో కలదు. ఇది చాలా ముఖ్యమైన రైల్వే జంక్షను. లోస్తానుండి లోభాగమునకును, దక్షిణమునుండి ఉత్తరముగాను జర్మను తిరోగమనము సాగుచున్నది. ఇట్లు జరుగునని మిత్రసైనికాధికారులకు కొలదిరోజుల క్రిందటనే గోచరమయ్యెను. బాటిపాగ్లియాతోపాటు మరి పదిమైళ్ల ఆగ్నేయమున గల అల్టావిల్లాను కూడ మిత్రసేన పట్టుకొనెను. సాలెర్నో ప్రదేశముయొక్క ఉత్తరపు కొననుండి జర్మనుసైన్యము వెనుకకుతగ్గుచున్నను, యావత్తు జర్మను సైన్యమును పూర్తిగా వెనుకకు తగ్గుచున్న దనుటకు వీలులేదు.

సాలెర్నోనుండి హాసిరా మీదుగా నేపిల్సుకు పోవుమార్గము మీదుగా మిత్రసేనలు తమ ఫిరంగుల పంక్తులను కొనిపోవుచున్నవి.

బ్రిటిషు అమెరికనుసేనల కార్యక్రమం

ఇటలీ మధ్యభాగములో అష్టమ బ్రిటిషు సైన్యము నేపిల్సు లేవువంకకును, ఐదవ అమెరికను సైన్యము సాలెర్నో ప్రదేశమున లోస్తానుండి లోభాగమునకును పోవుచున్నదని చెప్పవచ్చును.

సాలెర్నో చుట్టుప్రక్కలజర్మనురక్షణలు

సాలెర్నో చుట్టునున్న కనుమలను మార్గములను జర్మను సైన్యము ఇంకను కాపుకాయుచున్నది. ఒక్కొక్కచోట వారొక పూర్తిపటాలమును కూడ ఉంచిరి. సేనతక్కువగా నున్నచోట పైనుంచి ఆకాశగొడుగుల ద్వారా సైనికులను దింపుచున్నారు. బ్రిటిషు సైనికులు కాల్పు ఫిరంగులనుండి తప్పించుకొనవలెననుచో, వారికను చాలాదూరము వెనుకకు పోవలసియుండును.

మిత్రసేనలకు సఫలయిలు

దక్షిణ ఇటలీలోని అప్పూలియాలోని బ్రిండిసీలో మిత్రసేనలు సఫలయిలు నిరివిగా దిగి ఇటలీ మధ్యభాగములోని సాలెర్నో ప్రాంతము చేరుకొనుచున్నవి. మధ్య ఎట్టి ఆటంకములును ఏర్పడుటలేదు. దక్షిణ ఇటలీలో చాలా విమానాశ్రయములను ఇప్పుడు మిత్రమండలివారు కొనుచున్నది.

సాలెర్నో ప్రదేశమున ఖైదీలుగా పట్టబడిన జర్మను సైనికులలో చాలా మంది వెనుక స్టాలిన్‌గ్రాడు యుద్ధములోపాల్గొన్నవారు.

జర్మను విమానములు బయటికి వచ్చుటలేదు

మిత్రవిమానములకు వెరచి దక్షిణ ఇటలీలో ఎచ్చటను జర్మను విమానములు సంచరించుటలేదు. రోము చుట్టు ప్రక్కలగల వైటర్బో మెకియాంపిమ్లీ ప్రాంతికాడిమారే విమానాశ్రయములపైన మిత్రవిమానములు బాంబులు కురిపించునపుడుకూడ జర్మను విమానములు బయటికివచ్చి పోరుటకు సంసిద్ధత కనబరచలేదు.

సాలెర్నో-నేపిల్సుమార్గము యుద్ధరంగం

బారీనుండి సాలెర్నోకు పోవుమార్గము మిత్రవశమగుటవల్ల అచ్చట యుద్ధము మానినది. సాలెర్నో-నేపిల్సుమార్గమున యుద్ధము ముమ్మరమగుచున్నది.

బడాగ్లియో మిత్రులచేతిలోనున్నాడు

లండను, సెప్టెంబరు 18:—

బడాగ్లియోగారు తమ వశమందున్న ఇటలీయను ప్రదేశంలోనున్నట్లు మిత్రమండలి ప్రకటన చేసెను.

హిట్లరు సర్బియా ప్రధాని సమావేశం

లండన్, సెప్టెంబరు 19:—

హిట్లరు నిన్నటిరోజున సర్బియా ప్రధాని జనరలు మిలాన్ నెడిచ్ గారికి సర్బనమొయిగి మాట్లాడెనని జర్మను రేడియో దెలిపెను. అంతకుముందు విదేశాంగమంత్రి వాన్‌రిబెంట్రాపుగారు జనరలు నెడిచ్‌గారితో దీర్ఘసంభాషణ జరిపిరి.

ఇటలీ రాజకుటుంబపు ద్రోహచర్య

తనకు తోడ్పడవలెనని ఇటాలియనులకు మసులోని విజ్ఞప్తి

లండను, సెప్టెంబరు 18:—

జులై 25 తేదీన ఇటలీరాజుతో తాను గావించిన సంభాషణలనుగూర్చియు, తన్ను అరెస్టుచేసి, మిత్రమండలివారికి అప్పజెప్పవుద్దేశ్యముతో ఒక ప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకు తీసికొని వెళ్లుట నుగూర్చియు వివరించిన మాదట సీనర్ ముసోలిని ఇటాలియన్ రేడియోలో ఈ క్రింది విధముగా చెప్పెను:—

ఇంతలోపల నా యెడల సోదరప్రేమను, సుహృద్భావమును నెల్లడించు తంతివార్తయొకటి హిట్లరు నుండి వచ్చెను. ఫ్రేఫెక్టు అనుగొప్ప అధికారి నాపద్దకువచ్చి 'నీవు మాటహామీతో బందీగా చేయబడితివి.' అని చెప్పెను. నే నెన్నడు శత్రువులవశము కానని సెప్టెంబరు 12 వ తేదీ రాత్రి నాకు తెలియచెప్పెను. తరువాత హిట్లరు నీట్జుగ్రంథములను నాకు పంపెను. జర్మనులు చాలా విశ్వాసపాత్రులనువారు. ఈ మహత్తరమైన గుణము జర్మనుల ఆధ్యాత్మిక దృక్పథమును వెల్లడించుచున్నది. జర్మనులు నన్నువిడిపింతురని నే ను ఆశించుచుంటిని. మధ్యాహ్నము 2 గంటలకు ఆకాశనౌకలు చాలా మంది దిగిరి. ఎట్టి ప్రతిఘటనము నైనను శిథిలముచేయ వారు కృతనిశ్చయులై యుండిరి. కాపలాకాయుచున్నవారి నివసమును తెలిసికొని తుపాకులు కాల్చలేదు. రెండు నిమిషములలోనన్ను వారు చెరనుండి విడిపించిరి. జర్మనుల ఈ సాహసకార్యము చిరస్మరణీయమగ గాథగానుండును.

ఇటలీజాతికి ద్రోహము

నా అరెస్టు విడుదలకు సంబంధించిన నాటకము యింతటితో సంతమగుచున్నది. కాని ప్రజాప్రతినిధి రాజ్యములకు అనుకూలమగు ప్రభుత్వము జులై 25వ తేదీన ఇటాలియను జాతికి కలుగజేసిన మహాపాపదవముతో పోల్చిచూచినచో ఈవిషయము చాలాస్వల్పమైనదిగా నుండును. ప్రభుత్వము వారు ఫాసిస్టుపార్టీకిని, పరిపాలనకును, ఇటాలియను జాతికిని యిట్టిద్రోహముచేయ వీలనని ఫాసిస్టగవాడెన్నడు తలచియుండడు. 20 సంవత్సరములపనిని, 20 సంవత్సరములు పాటుబడుట కలవ ప్రపంచములో మనకు కలిగిన ఘనతను మనకు చేకూరిన సామ్రాజ్యమును బుగ్గిపాలు

(3 వ పేజీ చూడుడు)

బర్మాపై దండయాత్ర

ఇండియానుండి త్వరలో ప్రారంభము

మిత్రసన్నాహాలుగూర్చి జపాను ఆందోళన

లండను, సెప్టెంబరు 19:—

ఇండియానుంచి బర్మామీదకు త్వరలోనే దండయాత్ర సాగింపబడునని జపానువారు ఎరుగుచూచుచున్నారనియు, మిత్రరాజ్యాలు అందుకొరకై సర్వసన్నాహములు చేయుచున్నారనియు బంగాళాఖాతములోని కోస్తాప్రాంతములందు బ్రిటిషువారి యుద్ధనావలు ఎక్కువగా గస్తీ తిరుగుచున్నవని టోకియోలోని అపాహి సింభనుపత్రిక వ్రాసినట్లు జర్మను వార్తాసంఘము తెలుపుచున్నది.

జర్మను వార్తాసంఘము ఇట్లు వ్యాఖ్యానము చేయుచున్నది. సెప్టెంబరు మాసాంతమునకు బర్మాలో వర్షఋతువు ముగియును. మామూలుకంటె ఒక నెల ముందుగానే వర్షకాలము అక్కడ యీయేడు సమాప్తమగును.

టోకియో రేడియో ప్రకటన

జపాను దేశంమీదకే శత్రువుదండెత్తిరావలెనని పెద్దప్రయత్నము చేయుచున్నాడు. అందుకొరకై పసిఫిక్కుసముద్ర తూర్పు ప్రాంతంలో కొన్ని ప్రదేశములను శత్రువులు ఆక్రమించుచున్నారు. ఆప్రదేశములనుండి జపానుమీదకే పెద్ద నౌకాదళముతో దండెత్తిరావలెనని వారి ప్రయత్నం.

అదేసమయంలో ఇండియాకు తూర్పుగా కొంత దండయాత్ర సాగించవలెనని కూడా శత్రువు సంకల్పించియున్నాడు.

బంగాళాఖాతములోను, హిందూమహాసముద్ర దక్షిణ ప్రాంతంలోను శత్రువులు యీ దండయాత్రను ఇండియానుంచి తూర్పుగా సాగించుటలేదు. అందుకొరకై బ్రిటిషువారి ఇండియను నౌకాదళము యుపయోగింపబడును.

జపాను దేశంమీదకు సాగింపబడే దండయాత్రకు అమెరికావారి నౌకాదళము ఉపయోగింపబడును కాబట్టి ఆసియాఖండ ప్రాచ్యభాగంలోని నికరమైన మహాసంగ్రామము ఇప్పుడు ప్రారంభమైనది.



చర్చిలు పునరాగమనం

పార్లమెంటులో భవిష్యత్తు యుద్ధచర్యలను వివరింపవచ్చును

లండను, సెప్టెంబరు 19:—

బ్రిటిషుప్రధాని ఇంగ్లాండుకు తిరిగివచ్చాడని అధికార రీత్యా సెం 10 డౌనింగువీధి నుండి ప్రకటింపబడెను. వారితో చర్చిలు సతి కూతురు ప్రచారమంత్రి కూడావచ్చిరి.

చర్చిలుగారు యీవాళ రాత్రి లండను చేరారు. చర్చిలుగారికి యూస్టన్ స్టేషనులో అనేక క్యాబినెటు సభ్యులు యితర ఉద్యోగులు గొప్ప స్వాగతమొసగిరి.

చర్చిలుగారు తన మిత్రులతో కరస్పందనము గావించి కుశలప్రశ్నల అడిగి అక్కడివారికి వందనములు దెలిపిరి. వారు డౌనింగు వీధికి మోటారులో వెళ్లగా ప్రజలు ఉత్సాహంతో జయధ్వానములు సలిపిరి. ప్రధాని చాలాఉత్సాహముతోనుండి యథాప్రకారం చుట్ట కాలుస్తూయుండెను.

యుద్ధచర్య వివరాల తెలుపవచ్చు

రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఇట్లు దెలుపుచున్నాడు:—

యుద్ధారంభమైనతరువాత చర్చిలుప్రధాని యిపుడు ఉత్తర అమెరికాలో యున్నంత కాలం మరెప్పుడూ బ్రిటను వదిలియుండలేదు. త్వరలో ప్రారంభం కానుండే కామన్సుసభలో చర్చిలు ప్రధాని రూజువెల్టుతో ఆరవమారు జరిగిన సమావేశవిశేషాలను నివేదింప సిద్ధంగా నున్నారు. యూరోపులో భవిష్యత్తు యుద్ధచర్య కే రీతిగా జరుగునో వారు తమ ప్రసంగంలో నూతనగా తెలుపవచ్చును. చర్చిలు ప్రధాని

అమెరికాలో నుండిన సమయమున నిటలీ ఆక్రమణ ఇటలీ దండయాత్ర ఇటలీ శరణాగతి మున్నగు గొప్ప సంభవాలవార్తలు వారి చెవిలో పడెను. ఈ విషయాలన్నిటినిగూర్చి చర్చిలు ప్రధాని తన ప్రసంగంలో వివరింపవచ్చును. అమెరికా బ్రిటను దేశాలు యుద్ధానంతరంకూడా సహకారముతో మెలగాలని హార్వర్డు విశ్వవిద్యాలయమున చర్చిలుగారు చెప్పియుండిరి. ఈ రెండు దేశాలు మిత్రత్వముతో నుంటె ఏదిశయును దుస్సాధ్యం కాదనియు వేరైపోతే అన్నియును భగ్నమైపోగలవనియును వారు చెప్పిరి. స్టాలిన్‌గారితో నూట్లాడి పరస్పర అభిప్రాయాలు చర్చించుకొనుట త్వరలో జరిగినట్టయితే తాను అమెరికాకువెళ్లినపని అపుడు పూర్తికాగలదని చర్చిలుగారు తెలిపియుండిరి.

బ్రిటనువశమైనఇటలీదీవులు

లండను, సెప్టెంబరు 20:—

డొడకనీస్ దీవులలోని కాస్టిలారిజోదీవి బ్రిటిషు వశమైనది. అచటనుండి వచ్చిన ఇటాలియన్ రక్షణార్థుల కబురునుబట్టి సెప్టెంబరు తొమ్మిదవ తేదీన అది వారివశమైనట్లు విశదమగుచున్నది. ఎట్టి ప్రతిఘటనయు లేకనే బ్రిటిషుసేనలట విడిసెనట. ఈ దీవి ఇటలీ జలవిమానముల కొరకుపుడు ప్రధాన పీఠమై యుండెను. అచట ఒక పెద్దనౌకాదళముగూడా రక్షణార్థుల కంపెబడెనట. లెరోస్ దీవిని మిత్రులు వశమొనర్చుకొనిరని గూడా గ్రహింపరచిరి. డొడకనీస్ దీవులలో కాస్టిలారిజోదీవి, అన్ని దీవులకు అతిప్రాచ్యదిశను విడివిడి, టర్కీతీరమునకు నాల్గుమైళ్ల దూరమునను, రోడ్సుదీవికి 9 మైళ్లదూరమునను యున్నది.

సామోస్ మిత్రవశం

లండను, సెప్టెంబరు 20:—

టర్కీకి మూడు మైళ్ల దూరమునను స్మర్నాకు 50 మైళ్ల దూరమునను వున్న సామోస్ శనివారం మిత్రవశమైనది. క్రీటునుంచి, రోడ్సువరకూ ఈ దండయాత్రలో మిత్రనౌకాదళము సంతత జర్మను బాంబు వర్షఝరి నుండి మానుకొని పోయి ఇట్టి సాహసకార్యమును సాధించినది. తొలుత గ్రీకుదీవి మిత్రులచే విముక్తమయ్యెను. తిరిగి ఇటలీచేతులలోనుండి మిత్రవశమైనది. దీనిలో క్రీట్‌రోడ్సులమధ్యన ఉన్న ఇతర ఏజియన్‌దీవుల తేలుటకుగూడా ఇది మెట్టనుచున్నది. ఇస్తాన్‌బుల్‌లోని లక్షమంది గ్రీకు లీ మిత్రవిజయవార్తకు సంతసిల్లిరి. దానిపై ఇద్దరు బ్రిటిషు సైనికాధికారులు ఆ దీవికి పోగా ఒక మతాధిపతి శాంతిసంధాన కార్యమున ప్రధానపాత్ర వహించెను.

ఇటాలియను రక్షణార్థులు రోడ్సునుండియు సామోస్ నుండియు తిండోపతంచేయగ అర్నాకు వచ్చిపడుచున్నారు.

డొడకనీస్‌దీవుల ప్రాధాన్యం

రాయిటర్సు ప్రత్యేక విలేఖరి ఇటులవ్రాయుచున్నాడు:— ఏజియన్ సముద్రమునకు ప్రాచ్యమార్గమున క్రీట్ టర్కీలకు మధ్య డొడకనీస్ దీవులుండుటవల్ల వీటి స్థానము ముఖ్యమైనది. క్రీట్ గ్రీసుల విముక్తికి ప్రధాన సోపానములు. రోడ్సులోని విమానాశ్రయములకి క్రీటు నూరుమైళ్లు, ఏథెన్సు 275 మైళ్లునూ వున్నది. సైప్రస్‌కు, డార్డెనల్సుకు 800 మైళ్లున్నవి. లెరోస్ దీవిని మంచి నౌకాశ్రయస్థానముగా ఇటాలియనులుమార్చి చక్కని రైల్వేడాక్‌నుపెట్టి బలపరచిరి. ఆస్టిపాలియా దీనిపై రెండు నౌకాశ్రయము లున్నవి. ఇటలీ నౌకానిర్మాణ స్థానము లున్నవి. గత నవంబరులో లెరోస్ దీనిపై మిత్రులు బాంబులను కురిపించిరి. కల్లాట్, మారిట్జా అను రోడ్స్ దీవిలోని విమానాశ్రయములు గూడా అడివరకు కొంతవరకు శిథిలమయ్యెను. అష్టమసేన విజయముల చేబట్టునున్నారని తెలియుటతోడనే అక్షరాజ్యములు తీర రక్షణల పటిలముచేయ ప్రారంభించినవి. స్థానికముగ విప్లవము చెలరేగునని చెదరుతో అక్షరాజ్యములు డొడకనీస్ దీవులపాలనలో చండశాసనులైరి. ప్రజానాయకుడన్న ప్రతివానిని గ్రీకునకంపి వేసిరి. అట్టి ప్రచండుడైన ఒక ఇటాలియన్ ఉద్యోగిని ఉరితీసిరి. ఆగ్రోశముతో కొన్నిగ్రామములను ఇటాలియనులు బాంబుచేసిరి. బహుజనమును నిర్బంధించిరి. 28 గురు పురుషులను స్త్రీలను వధించిరి.

స్మాలెంస్కు కీవువైపులకుదాడి

మాస్కోకు వాయవ్యంగా రష్యను పురోగమనం

మాస్కో, సెప్టెంబరు 19:—

కీవువైపుకు దండెత్తుచున్న రష్యను సేనలకు రెమాదాన్ రైల్వే జంక్షనున్నూ రెమాదాను పట్టణమున్నూ వశమైనది. మాస్కోకు వాయవ్యంగా కాలినినురంగంలో రష్యనులు ముందుకు చొచ్చుకొని పోవుచు కొత్తదండయాత్ర సాగించుచున్నారు.

రష్యా - ఫిన్లండు ప్రత్యేక సంధి

స్వీడెనులో ప్రముఖ రాజ్యాల సభ

స్టాకహోం, సెప్టెంబరు 19:—

స్వీడెనులోనున్న రష్యనుప్రభుత్వప్రతినిధియను కొల్లాంటేకు పతికి రాయబారిహోదా యివ్వబడెను. దీనినిబట్టి చూడగా కొన్ని పెద్ద ప్రముఖరాజ్యాల రాయబారుల సమావేశము స్వీడెనులో జరుగనున్నదనియు, ఆ రాయబారుల సభలో రష్యను రాయబారి కూడా సమానహోదాలో హాజరగుటకై అమెకు రాయబారిహోదా యివ్వబడెననియు యూహింపబడుచున్నది. రష్యాకున్నూ ఫిన్లండుకున్నూ ఒక ప్రత్యేక సంధి కుదుర్చ యీ సమావేశము జరుగగలదనియు, రష్యా మిత్రరాజ్యాల ప్రతినిధులు కూడా అనధికారహాజరు కాగలరనియు ఊహింపబడుచున్నది.

సార్డీనియాలోని జర్మనుసేన

కార్సికాకు ఉపసంహరణ

లండను, సెప్టెంబరు 19:—

రెండు ఇటాలియను డివిజనుల దాడులకు గురియై జర్మనుసేన సార్డీనియాను ఖాళీచేసి కార్సికాకు వెడలిపోయెనని మిత్రమండలి రేడియో ఎరుకపరచెను. సార్డీనియా విస్తీర్ణము 9300 చదరపుమైళ్లు. మధ్యధరా సముద్రంలో దీనికన్న పెద్దదీవి ఒక్కటి మాత్రమే ఉన్నది. సార్డీనియా నుండి మిత్రసేన ఇటలీ మధ్యభాగముపై దాడులు వెడలుటకు చక్కని అవకాశము లభించును.

సార్డీనియా తూర్పుభాగము పర్వతమయము. ఈ దీవిలో కాగ్లియారీ నౌకాశ్రయము చాలాగొప్పది. ఉత్తర దక్షిణములుగా పోవురైలుమార్గము కాగ్లియారీ వద్దనే ముగియుచున్నది. కాగ్లియారీకి పడమర ఎల్మాస్ జలవిమానాశ్రయము కలదు. 11 పెద్దరేవులు 6 మంచి నీటికాలపు విమానాశ్రయములు ఈదీవిలో కలవు. ఈ దీవికి అతిసమీపమున ఉత్తరమున గల చిన్నదీవియగు మాడ్డలినాగూడ మంచి నౌకాశ్రయము.

బుడాపెస్టు పట్టణం ఖాళీ

లండను, సెప్టెంబరు 19:—

బుడాపెస్టు పట్టణమును కొంత ఖాళీ చేయమని హంగరీ ప్రభుత్వం ఉత్తరువు చేసినట్లు విస్కీరేడియో దెలిపెను.

ఫ్రాన్సులో విమానాశ్రయంమీద దాడి

లండన్, సెప్టెంబరు 16:—

అమెరికా విమానాలు, బ్రిటిషు విమానాలు యీవాళ ఉదయం ఫ్రాన్సులో లిల్లీ విమానాశ్రయంమీద దాడిచేసి బాంబులు వేసెను.

స్టాలెను ప్రకటన

స్టాలినుగా కీ క్రింది ప్రకటన గావించిరి.

స్మాలెంస్కువద్దను, కీవువద్దను జర్మను సేనలు బలమైన స్థావరమేర్పరచుకొని యున్నవి. స్మాలెంస్కు వైపుకు కీవువైపుకు రష్యనుసేన రెండుపెద్ద దండయాత్రలను సాగించుచున్నది.

స్మాలెంస్కువైపు సాగించుచున్న దండయాత్రలో (1) యార్సెవో, (2) దుఖోఫినా పట్టణములు ఆక్రమింపబడెను. కీవుపై దండయాత్రలో (1) ప్రిటాకీ, (2) లూబ్నీ, (3) క్రాస్నోగ్రాడు, (4) రోమ్నీ ఆక్రమింపబడెను. బ్రియాంస్కు రంగంలో (4) ట్రూబిషెసుక్ ఆక్రమింపబడెను.

మరికొన్నినగరాల ఆక్రమణ

యూక్రేనులోని ప్రెలూకీ పట్టణము రష్యనులచే ఆక్రమింపబడెను. పోల్టావా-కీవు రైలుమార్గం మీదనున్న లూబ్నీ క్రాస్నోగ్రాడు, రోమ్నీ నగరాలు బ్రియాంస్కునకు 50 మైళ్లు దక్షిణంగా ఉన్న ట్రుబిస్కు కూడా పట్టుకోబడెను.

స్మాలెంస్కురంగంలో విజయము

రెజెవు - స్మాలెంస్కు రస్తామీదనున్న యార్సెవో రష్యనుసేనలచే పట్టుకోబడెను ఇది స్మాలెంస్కునకు 40 మైళ్లు యీశాన్యముగానున్నది. యార్సెవోకు 40 మైళ్లు వాయవ్యంగాను స్మాలెంస్కుకు 10 మైళ్లు వాయవ్యంగాను ఉన్న దుకేషినా అను పట్టణము రష్యనులచే పట్టుకోబడెను. స్మాలెంస్కుకు ఆగ్నేయంగా యెల్నియావైపుకు కూడా రష్యనుసైన్యం దండయాత్ర సాగించుచున్నది. 4 దినములు యుద్ధంచేసిన పిమ్మట ఎరిమెంకో అను రష్యను సేనాని దుఖోషినా అను పట్టణమును పట్టుకొన్నలెను.

నీపరునదిని చేరుటకై వ్యయత్నం

నీపరునదిని చేరుటకై రెండువైపుల నుండి రెండు రష్యనుసేనలు అతివేగంగా ముందుకు పోవుచున్నవి. జాపోర్జోనుండి 24 మైళ్ల దూరంలో మెనిలోస్కీగారి రష్యనుసేన ప్రస్తుతం ఉన్నది. మరొక రష్యనుసేన రాకోస్కీగారి నాయకత్వమున చెరింగోవు వైపునుంచి పోవుచున్నది.

చెరింగోవు పట్టణం నీపరు నదికి 80 మైళ్ల దూరంలో ఉన్నది. క్రీవు నగరానికి 80 మైళ్ల దూరంలో ఉన్నది.

పాతలో గ్రాడులో రష్యనులు ప్రవేశించిరి. శేలకొలది జర్మను సైనికులు అచట మరణించి యున్నారు. వారి నందరిని రష్యనులు పాతిపెట్టుచున్నారు. అక్కడక్కడ నేల సొరంగములో దాగి యుండిన పౌరులు మెల్లగా పైకి వచ్చుచున్నారు.

డెస్నానదిని రష్యనుసేనలు పూర్తిగా దాటినవి

జర్మనులు ఇప్పుడు రష్యాను విడిచి పోనియెడల జర్మనుసేన రష్యాలో సర్వనాశనమగును. రష్యనుసేన డెస్నానదిని దాటినవి. రెండు మాసాలలో జర్మనులు డ్నీప్రాను

(2..వ పేజీ చూడుడు)

సీసా 1 కి 1 రూపాయి.

కావలెను

ఆస్పత్రులో, అసిస్టెంటు సివిలియన్ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేయుటకు, ప్రస్తుతపు డ్రైవింగ్ పైసెన్సులు కలిగియున్న, మోటారు డ్రైవర్లు కావలెను. జీతము, నెలకు 50/ లున్నూ యుద్ధపు అలవెన్సున్ను యివ్వబడును.

దినువు యే మెడికల్ త్రిమాటేరియన్ ఆఫీసున కైనను దరఖాస్తులు పంపుకొనగలరు.

మద్రాసు, బెంగుళూరు, గోయంబత్తూరు, తిరుచునాపల్లి, తిరువేంద్రం, బెజవాడ, ఎర్నాకులం.

నోటీసులు

చిత్తూరు జిల్లాకోర్టులో

A. S. No. 314/43 M. P. No. 330/1943

అపీలు వాది:-సు. వెంకట్రామయ్యశెట్టి,

అపీలుప్రతివాదులు:-మారియాంబీ వగైరా.

2-వ అపీలు ప్రతివాది సి. ఎం. అబ్దుల్ సుకూరు సాహెబు యొక్క క్రెడిటర్లకు నోటీసు.

అపీలు వాది తనకుగాను, సదరు సి. ఎం. అబ్దుల్ సుకూరు సాహెబు యితర క్రెడిటర్ల తరఫునన్ను పై దావా వేయుటకు సి. పి. సి. ఆర్డరు 8- రూలు 1 మేరకు కోర్టువారి యుత్తరువు పొందుటకు పై మనువు దాఖల్ చేయబడి సదరు అపీలు 30-10-43 తేదీకి వాయిదా వేయబడియున్నదని ఇందువల్ల తెలియచేయడమైనది.

చిత్తూరు, 19-9-43. } కె. వీరరాఘవాచార్లు, అపీలు వాది వకీలు.

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 312 of 1948

వాదులు:-మైసూరు ఎస్. కృష్ణయ్యశెట్టి వగైరా.

ప్రతివాదులు:—(1) బాలాపురం పెద్ద మునిసామిశెట్టి, (2) బాలాపురం పేలుశెట్టి

పై నెంబరులోని వాదులు ప్రతివాదులవల్ల రు 241-15-9 ను, రాబట్టు నిమిత్తం దావా వేయబడి ప॥ దావాలో ప్రతివాదుల యొక్క సంజాయిషీకొరకు 4-10-43 తేదీకి వాయిదా వేయబడియున్నది. సదరు దావా విషయమై ప్రతివాదులకు యేదైనను ఆక్షేపణ యున్నయెడల పై కనిన వాయిదా రోజున పైకనిన కోర్టులో హాజరై తెలియచేసుకోవలసినది. తప్పినంతట, ప్రతివాదుల పరోక్షములో తీర్మానించ బడునని సంగతి ఇందు మూలమున తెలియచేయడమైనది.

చిత్తూరు, 18-9-43. } కె. సి. శ్రీనివాసాచారి, వాదులపక్షీలు.

ఆంధ్రాపేపరుమిల్సు కం॥ లిమిటెడ్.

రాజమండ్రి

ఈ కంపెనీ వాటాదారులలో నొకరైన, కాకినాడ వాస్తవ్యులు పైడా వెంకట నారాయణగారు, వాటాదారుల తరఫున ప్రతినిధిగా, యీ కంపెనీపైనను, ప్రస్తుత డైరెక్టర్ల, పైనను, డిజెంటరు ట్రస్టీలపైనను, డిజెంటరు ట్రస్టీల ఏజెంట్ల పైనను, 1942 అక్టోబరు 1943 జనవరిమధ్య వాటాల అలాటీలపైనను, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా జడ్జిగారి కోర్టులో, ఒ. ఎస్. నెం. 10 ఆఫ్ 1943 న దావా దాఖలుచేసిన విషయం, రాజమండ్రి, ఆంధ్రాపేపరు మిల్సు కంపెనీ, లిమిటెడ్. వాటాదారులలో కొందరికి తెలిసియే యున్నది.

కంపెనీయొక్క సాధారణ సమావేశమును జరిపించు విషయంలో నున్ను, రిసీవరును నియమించు విషయములోనున్ను యింజంక్షనుకు పైదావాలో, వాది దాఖలు చేసుకున్న రెండు పిటీషనులు, ది 1943 అక్టోబరు 15 వ తేదీన రాజమహేంద్రవరం, జిల్లా జడ్జిగారి సమక్షమున విచారణకు వాయిదా వేయబడినవి.

ఉభయపక్షాల వాదనలను కంపెనీ వాటాదారులు పూర్తిగా అవగాహన చేసుకునే నిమిత్తమై, సెటిల్మెంటు పరిష్కారకలు, పిటీషనులు, అఫిడవిట్లు, వాదిచే కోర్టులో దాఖలు చేయబడిన యితర డాక్యుమెంట్లు, వ్రాతపూర్వకమైన స్టేటుమెంటులు కౌంటర్ అఫిడవిట్లు వివిధ ప్రతివాదులచే కోర్టులో దాఖలు చేయబడిన తదితర డాక్యుమెంట్లు, వాటాదారులు చూచుకొనునట్లుగా యీ కంపెనీయొక్క ఆఫీసులో నుంచ వలయునని, కొందరు వాటాదారులు సూచించియున్నారు.

ఈ సూచన అంగీకరింప బడినది. వాదిచేగాని యే ప్రతివాదిచేగాని కోర్టులో దాఖలు చేయబడిన ప్రతి డాక్యుమెంటు యొక్క అసలు నకళ్లు రాజమహేంద్రవరంలోని యీ కంపెనీ ఆఫీసు నందు వుంచబడునని యీ, యే వాటాదారుగాని, ది 1943 సెప్టెంబరు 24 వ తేదీగాని అనంతరంగాని ఆఫీసుపనిచేయు కాలములో, వారికి ఉచితంగా చూచుకొన కన్నుపనియు కంపెనీ వాటాదారులకు యిందుమూలముగా తెలియచేయడమైనది.

(అనుమతిని)

రాజమహేంద్రవరం, 1943 సెప్టెంబరు 16 | ఏ. డి. చౌదరి, జనరల్ మేనేజరు.

గంటలవంపాంగం

స్వభాను నం॥ భాద్రపద బ॥ అష్టమి 1943సం॥ సెప్టెంబరు 21మంగళవారం

మంది అ॥ తె 4-35 మ్యుగ రా 9-10జ్యేష్ఠం తె 6-13 ల.

బ॥ నవమి సెప్టెంబరు 22 బుధవారం

బుధి ప॥ తె 5-55 ఆర్ద్రా రా 10-59 శివ శ్రద్ధం ఉ 7-55 కు.



స్వభాను నం॥ భాద్రపద శు॥ సప్తమి

సోమవారము

చర్చిలు రాయబారము

చర్చిలు ప్రధాని అమెరికా యాత్రను ముగించుకొని మరల స్వదేశమునకు వచ్చి చేరెను. ఈ సారి నెలదినములకుపైగా నతడమెరికాయందుండవలసి వచ్చెను. సంగ్రామారంభ మాదిగ, నతడాక్రమించుచున్న నింతకాలమెన్నడును స్వదేశమును వదలి యుండలేదు. క్వెబెక్ సందును, వాషింగ్టనునందును జరిగిన సమావేశములయందు చర్చకువచ్చిన సంగ్రామవ్యూహనిర్ణయాలయొక్కయు, తత్సంబంధమగు రాజకీయసమస్యల యొక్కయు ప్రాముఖ్యత కిదియే నిదర్శనము. ఇటలీ, యుద్ధము విరమించి శరణు వేడుటకు సిద్ధముగ నున్నదను విషయము దెలిసికొనిన పిమ్మటనే చర్చిలు అమెరికాకు ప్రయాణమై వెడలెను. కనుక ఇటలీ ప్రభుత్వ సందేశము నంగీకరించి ఇటలీ ఆక్రమణకును, మధ్యధరా రంగములయందును, ఐరోపా పడమటి తీరములయందును దండయాత్రా సన్నాహములు గావించుటకు చర్చిలు అమెరికాకీ యాత్రను సమకట్టి యుండెననుట తప్పగాదు. ఆ నిర్ణయముల ఫలితములు, కొంతవర కపుడే ఇటలీయందును, మధ్యధరా రంగముల యందును గనుపించుచునే యున్నవి.

దీనిలో, మధ్యధరా వ్యవహారములు చాలవరకు, మిత్రనాయకులూహించినటులు, అనుకూలముగనే పరిణమించెనని చెప్పవచ్చును. ఇటలీరాజును, బడాగ్లియో మంత్రియు తమ వాగ్దానమును పూర్తిగ నెలుపు కొనుటకు ప్రయత్నించిరి. దీని ఫలితముగ, ఇటాలియను నౌకాదళము ఇంచుమించు అంతయు మిత్రమండలికి వచ్చి చేరినది. ఇటలీ యందు దక్షిణభాగము మిత్రసేనల ఆక్రమణక్రిందకు వచ్చినది. జర్మనులు బలముగనున్న ఉత్తరజిల్లాలయందు గూడ ఇటాలియను సేనలును ప్రజలును, జర్మనుల ప్రతిఘటించుచు, తొందర గల్గించుచున్నారు. ఈ సందర్భమున మిత్రమండలికి లభించిన లాభములివియే అనుకొనినను గూడ వీని నల్పమని చెప్పుటకు వీలులేదు. ఇటాలియను ప్రజల నిపుణతయ పైపునకు త్రిప్పకొనుటకు గాను, నాజీనాయకులు ముసులోనీని, పదవుల గాపించి వారిచే కొత్త ప్రభుత్వమును నెలకొల్పజేసిరి. కాని, యుద్ధముచే విసిగియున్న ఇటాలియను ప్రజలయందు ముసులోనీ పేరు ఎక్కుడు సంగ్రామోత్సాహమును గల్గించుట సందియము. నాజీనాయకులీ వ్యవహారమున పిట్యాద్వేగముతో ఉత్తర ఇటలీయందును, బొల్సనులయందును సైనిక రక్షణ సన్నాహములు గావించుకొనిరి. మిత్రసేనలకు మరికొంత యవకాశము లభించియున్న యెడల ఇటలీ మధ్యభాగమునను బొల్కనులయందును, దక్షిణ ప్రాన్సునందును గూడ, అపూర్వమగు విజయములు సాధించి యుండెడివి. దానితో నాజీ పరాజయమింకను సన్నిహితమై యుండెడిది.

క్వెబెక్‌నుండి బ్రిటిషు ప్రతినిధులు వాషింగ్టనునకు జనదరనియు, సోవియటు ప్రతినిధులు గూడ నా సంప్రదింపులయందు పాల్గొనవచ్చునని యు కొన్నిదినముల క్రిందట సూచింపబడెను. చర్చిలు ప్రధాని వెంటనే స్వదేశమునకు బయలుదేరకపోవుట కదియే కారణమని గూడ అపుడు దెలిపి యుండిరి. కాని, వాషింగ్టనునందట్టి సంప్రదింపులు జరుగక పోవుటకు చదీయము. కొలదికాలములోనైనను అట్టి "మూడు రాజ్యములసమావేశము" జరుగుచిహ్నాలు కనుపింపవు. రష్యాయొక్క సహాయము లేనిదో జర్మనీ నోడించుట బ్రిటను అమెరికాలకు దుస్తరమగు కార్యము. రష్యాయొక్క హృదయపూర్వక మగు సహకారము లేనిది, సంగ్రామానంతరి ఐరోపా రాష్ట్రములయందు సుస్థిరమగు శాంతి చేకూరుట దుస్సాధ్యము. ప్రస్తుతమీ మూడురాజ్యములును హృదయపూర్వక మగు సంప్రదింపులచే నవరించుకొన వలసిన రాజకీయ వివాదాంశములు లేవని చెప్పవీలు లేదు. అట్టి అంశము లున్నవనుటకు ఇంతవర కిట్టి సమావేశము సాధ్యము గాక పోవుటయే నిదర్శనము.

సంగ్రామానంతరము ఐరోపా దేశములలో రష్యాకెంత ప్రాబల్యముండవలెను; బ్రిటను కెట్టి పలుకుబడి యుండవలెనను రాజకీయ విషయములు ఇట్టి వివాదాంశములలోనికే వచ్చును. ఈ విషయములను, పరిష్కరింపవలెననియు, ఐరోపా పశ్చిమతీరమున కొత్తయుద్ధరంగమును ప్రారంభించుటకు ఆలసింపరాదనియు సోవియటులు గోరుచున్నారు. అందుకు వెంటనే మూడు రాజ్యముల సమావేశము జరుపవలెనని రష్యను వాదము. వీనిలో రాజకీయ సమస్యల చర్చించుటకు బ్రిటను అమెరికాలు సిద్ధముగ నున్నను రెండవ రంగమును గురించి ముందుగ చర్చించుటకు బ్రిటను అమెరికాలు అంగీకరించుచున్నటులలేదు. చర్చిలు ప్రధాని క్వెబెక్ సమావేశానంతరము ప్రసంగించుచు, "బ్రిటను నందలి మిత్రసేనలు ఇంగ్లీషుఛానలును దాటి ఫ్రెంచి బెల్జియం పోలండు తీరములలో దిగుటకు సిద్ధముగ నున్న" వని ప్రకటించియుండెను. అయినను, ఆ దండయాత్ర యెపుడు ప్రారంభమగునో తేల్పక - ఇతర విషయముల చర్చింపవలెనని గోరుట, సోవియటు ప్రభుత్వమునకు అపోహ గల్గించుట సహజము; అట్టి విభేదములు తొలగించుటకును, ఏకలక్ష్యముగల యుద్ధవ్యూహమును సిద్ధపరచుటకును గూడ ఇట్టి "త్రిరాజ్య" సమావేశ మవసరము. అంతవరకును, చర్చిలు అమెరికాయాత్ర యొక్క ఆశయము పూర్తిగ ఫలించెనని సంతసింప వీలులేదు.

పోవు విజ్ఞప్తి - జర్మను ధిక్కారము

న్యూయార్కు, సెప్టెంబరు 18:—

ఇటాలియను ప్రజలను క్రూరముగా హింసించుచున్నందుకు ఇటలీ ముఖ్యపట్నమగు రోములోని మతగురువగు పోపు తీవ్రమగు అసమ్మతి తెలిపెను. అందువల్ల మంచి ఫలిత మేమియు కలుగలేదు. రోమును జర్మనులు ఖాళీ చేసినగాని జర్మను సేనాని యగు కెస్సెల్రింగుతో మాట్లాడుటకు పోపు ఇష్టపడుట లేదు.

బెంగాలులో క్షుధార్తులు

కలకత్తానగరంలో చావులు

కలకత్తా, సెప్టెంబరు 19:—

కలకత్తానగరంలో వీధులలో పడివున్న క్షుద్రోగుల శవములను తీసుకొనిపోవుటకు నియమించబడిన పోలీసుదళంవారు నిన్న 18 వ తేదీని 26 శవములను తీసుకొనిపోయారు. ఈవారి సాయంకాలం 5 గంటల వరకు 24 శవములను తీసుకొనిపోయారు.

నిన్న మూడు ఆసుపత్రులలో 195 మంది క్షుద్రోగులను చేర్చారు. అయిదు ఆసుపత్రులలో చికిత్సను పొందుచున్న క్షుద్రోగులలో 50మంది నిన్న చనిపోయారు. నిన్న 100 మందిని ఆసుపత్రులనుంచి పంపించేశారు.

నేడు ఉదయమున కలకత్తాలో వెలువడిన స్టేట్సుమను పత్రికలో ప్రకటించబడిన వార్తలో యీలాగు వున్నది.

ఈ లెక్కలు సరియైనవా?

ఆగస్టునెల మొదటి తేదీనుంచి సెప్టెంబరు 15 వ తేదీవరకు కలకత్తా నగరంలో పోలీసు, హిందూసత్కారసమితి, అంజుమను ముస్లిములు యిస్లాం యీమూడు దళముల వారున్ను మొత్తం 2107 క్షుద్రోగుల శవములను వీధులలో నుంచి తీసుకొని పోయారని ప్రకటించారు. ఈ అంకె సిసలైనదే అని చెప్పడానికి వీల్లేదు. బ్రిటిషు సామ్రాజ్యంలో రెండవనగరమని చెప్పబడుతున్న కలకత్తా నగరంలోని శవాల లెక్కలను మాత్రమే ప్రకటించారు గాని బెంగాలులో యితర పట్టణాలలోను గ్రామాలలోను చనిపోయినవారి లెక్కలను ప్రకటించలేదు.

ఆగస్టునెల 16 వ తేదీనుంచి సెప్టెంబరు నెల 16 వ తేదీవరకు కలకత్తా నగరంలో 3582 మంది క్షుద్రోగులను ఆసుపత్రులలో చేర్చారు అని ప్రకటించారు. ఈ లెక్కలలో కూడా లోట్లు వున్నాయి. గనుక యీ లెక్కలినిన్నకూడా సిసలైనవని కొనలేక చెప్పవలసివుంది.

నైరృతి పసిఫికు

ములపోంగు మిత్రుల వశమైనది

నైరృతి పసిఫిక్కు, సెప్టెంబరు 19:—

1,200 టన్నుల జపాను సరకునౌకా న్యూగినికి ఉత్తరంగా హంసాసముద్రంలో అమెరికనువిమానాలచే బాంబుప్రయోగాలవల్ల ముంచివేయబడెను.

లాయికి 1 మైలు దూరంలోఉన్న మహోనను ఆస్ట్రేలియను సేనలు ఆక్రమించెనని జపాను సైనికులు దారి తెన్నులేకుండా వెర్రివానిచేతి రాయిలాగున తుపాకులకొద్దీరి. లాయిని ఆక్రమించినప్పుడు ఆచట జపాను సేనలు విడిచిపెట్టిన రెండు పెద్ద ఫిరంగులు చాలా మరఫిరంగులు తుపాకులు తోటాలు ఆస్ట్రేలియను సేనలకు దొరికెను.

ఫిలిప్పయిను దీవులలో అమెరికనులన జపానువారు ఓడించినప్పుడు, అమెరికనులతాలూకు తుపాకి తోటాలనే విశేషంగా జపానువారు పట్టుకొనిరి. ఈ అమెరికను తోటాలనే జపాను సైనికులు ఇక్కడ ఉపయోగించుటకు తెచ్చి ఇచట విడిచిపెట్టిపోయిరి. అవి ఆస్ట్రేలియను సైనికులకు వశమైనవి.

ఇటలీరాజు స్విజర్లాండులో?

లండను, సెప్టెంబరు 18:—

ఇటలీరాజు ఎమాన్యుయల్ గారు స్విజర్లాండులో నున్నట్లు స్విజర్లాండు లేడియో తెలిపెను.

సాలమనుదీవులలో కొత్త జపాను సేనలు

సాలమనుదీవులలోని జాయిను ఫొయిసీ వద్ద 20 జపానువిమానాలు నాశనం చేయబడెను.

సాలమనుదీవులలో జపానువారు తిరిగి కొత్తసేనలను చేర్చుచున్నారు.

నెదర్లాండ్సు కొత్త రాయబారి

లండన్, సెప్టెంబరు 19:—

రష్యాలో నెదర్లాండ్సు కొత్త రాయబారి బారన్ వాన్ బ్రూగల్ డగ్లస్ గారు తన అధికారపత్రములను క్యాలినిన్ అగ్రతునికి నిన్న సమర్పించెనని మాస్కో రేడియో యీవార్త చెప్పెను.

రష్యాలో అమెరికా రాయబారి వాషింగుటను ప్రయాణం

మాస్కో, సెప్టెంబరు 19:—

రష్యాలోని అమెరికను రాయబారియగు అడ్మిరలు విలియం స్టాన్లీ గారు రష్యానుంచి బయలుదేరి అమెరికాకు వెళ్లి వీరు ప్రెసిడెంటు రూజువెల్టుతో సంప్రతించెదరు. బరుగబోయెడి సంప్రతింపులను గూర్చిన సూచనలేవియు మాస్కోలోని అమెరికను రాయబారి కార్యాలయంలో తెలియలేదు.

వాషింగ్టన్, సెప్టెంబరు 19:—

అమెరికా ఉత్పత్తిశాఖ ప్రధానోద్యోగి డోనాల్డు యం. నెల్సన్ గారు త్వరలో లండనకు బ్రిటను అమెరికాదేశాల ఆయుధ సామగ్రి ఉత్పత్తిని అభివృద్ధిపరుచుటకు మార్గాలను ఆలోచించి వాటిని ఆచరణలో పెట్టుటకు వెళ్లనున్నారని ఎంచబడుచున్నది.

రాయలసీమకుసహాయం

బొంబై ప్రజలకు దేశభక్తుని విజ్ఞప్తి

బొంబాయి ఆంధ్రమహాసభవారి సన్మాన పత్రం

బొంబాయి, సెప్టెంబరు 20:—

ఆదివారం సాయంత్రం బొంబాయి ఆంధ్రమహాసభవారు సమర్పించిన సన్మానపత్రానికి సమాధానం యిస్తూ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు రాయలసీమ క్షామాన్ని గురించి, ఐదులక్షలమంది స్త్రీలు పురుషులు, శిశువులు పడుతున్న కష్టాలను గురించి మాట్లాడారు. దక్షిణదేశ నాయకులున్నూ, బొంబాయి పురప్రముఖులున్నూ అనేకమంది సంతకాలతో బొంబాయిప్రజలకు ఒక విజ్ఞాపన చేయబోతున్నామనీ, రైట్ ఆనరబుల్ వి యస్. శ్రీనివాసశాస్త్రి, కె. శ్రీనివాసన్ ('హిందూ' సంపాదకులు) సర్. అల్లాడి కృష్ణస్వామయ్య, సర్. యస్. రాధాకృష్ణన్, ఆర్. సూర్యనారాయణరావుగార్లు విజ్ఞప్తిని బలపరస్తున్నారనీ దేశభక్తుడు వెల్లడిచేశారు.

బొంబాయి ఆంధ్రమహాసభవారు సమర్పించిన సన్మానపత్రంలో శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు గత 30 సం॥లుగా దేశానికి చేసిన సర్వతోముఖమైన సేవను వుగ్గడించారు. రాయలసీమ క్షామబాధితుల సహాయార్థం పంతులుగారు తమ 78సంవత్సరంలో ప్రవేశమను లెక్క చేయకుండా బొంబాయికి విచ్చేసినందుకు వారి త్యాగశీలాన్ని ప్రశంసించారు. మహాసభ గౌరవ కార్యదర్శి ఆర్. కె. చింతామణిగారు సన్మాన పత్రం చదివారు.

బొంబాయి నగరంలో క్షామనిధి వసూలు చేయగలందుకుగాను శ్రీ వెంకటప్పయ్య పంతులుగారికి సహాయపడేందుకై దివాన్ బహదూర్ నారాయణరావు, వి. సాయనగారి అధ్యక్షతను అధికార, అధికారేతరులతో ఒకసంఘము నెలకొల్పబడినదని మహాసభ అగ్రగణ్యులు శ్రీ ఠాకరవరసు హనుమంతరావుగారు సభలో ప్రకటించారు.

శ్రీ శిష్టా వెంకట్రావు, చావలి నాగేశ్వరరావు, యస్. పి. నరసింహాచార్యగార్లు మాట్లాడుతూ బొంబాయి ప్రజలు క్షామనిధికి సాయపడగలరని ఆశించారు.

శ్రీ వెంకటప్పయ్య పంతులుగారితోకలిసి ఈ పనిని నిర్వర్తించేందుకు బొంబాయికి అరుదెంచిన శ్రీ టి. రాధాకృష్ణయ్యగారిని కూడా ఆహ్వానించారు.

ఇంతవరకు తాము కొందరు ప్రముఖులను సందర్శించామనీ, ఈ వారంలోపల తక్కినవారిని చూడగలమనీ, శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు చెప్పారు. రాయలసీమ క్షామ పరిస్థితులను వివరించి ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్. విజయరాగారు చేస్తున్న ఘనమగు సేవలను ప్రశంసించి, బొంబాయి ప్రముఖులు యథాశక్తి తోడ్పడవలెనని పంతులుగారు విజ్ఞప్తి చేశారు.

రష్యాయుద్ధం

(1-వ పేజీ తరువాయి)

నుండి పూర్తిగా తరిమివేయబడిరి. ఆకురాలు కాలంలో వర్షాలు ప్రారంభమగును. అంతకుపూర్వమే నీపరునదికి రష్యను సేనలు చేరుకోగలవు. ఆటుపిమ్మట శీతకాలం రాగలదు. అప్పుడు రష్యనులు మరింత మొండిధైర్యంతో పోరాడగలరు. రష్యాలోని జర్మనులను పూర్తిగా రష్యా పరిహద్దులనుండి తరిమివేయుటకు రష్యను సేనలు ఇంకా చాలా యుద్ధయాత్ర సాగింపవలసి యున్నది. బ్రియాంస్కుకు నైరృతిగా నున్న బ్రుబిషెస్కును రష్యనులు ఆక్రమించిరి. దీని అర్థ మేమనగా డెస్నానదిని రష్యనులు మరొకచోట దాటగల్గిరి. బ్రియాంస్కునుండి రాస్లావెలుకు చేరుటకు మరొక 85 మైళ్ల ముందుకు రష్యను సేనలు పోవలెను.

పోల్టావావద్ద యుద్ధం

పోల్టావాడొన్సాన్ రైలుమార్గంమీదనున్న క్రాస్నోగ్రాడు రష్యనుల వశమైనది. ఇది రష్యనులకు చాలా ఆక్కరకుకాగలదు. పోల్టావావద్ద జర్మనులు పెద్దటాంకులతో పట్టుదలగా పోరాడుచున్నారు. కాని, ప్రక్కవాటుగా రష్యనుసేనలువచ్చి పోల్టావాను కత్తెరవ్యూహములలో నొక్కివేయుచున్నవి.

పోల్టావాపైపుకు రష్యనుసేనలు ముందుకు 9 మైళ్లుపోయి క్రాస్నోగ్రాడు పట్టణము 250 జనావాసములను పట్టుకొనెను. పెట్రోగ్రాడుకూడా పట్టుకోబడెను. పీట్రోపెట్రోస్కువైపుగా ముందుకు 11 మైళ్లుపోయి 80 జనావాసములను ఆక్రమించెను.

నవోగ్రాడు సెవెర్స్కీకి పశ్చిమంగా 18 మైళ్లు ముందుకు పోయి 100 జనావాసములకు పైగా ఆక్రమించెను. చెర్నిగోవు పట్టణంకూడా ఆక్రమింపబడెను.

బ్రియాంస్కుకు నైరృతిగా ముందుకు పోయి 300 జనావాసములు ఆక్రమింపబడెను. క్రాస్నోకూడా ఆక్రమింపబడెను. రాస్లావలు వైపుకు 9 మైళ్లు ముందుకుపోయి 100 జనావాసములను ఆక్రమించెను.

రష్యాలోని అన్నిరంగములలోను 33 జర్మను టాంకులు 36 జర్మను విమానాలు సెప్టెంబరు 18 తేదిని ధ్వంసముచేయబడెను.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, సెప్టెంబరు 18:—

నేడు అందిన మొత్తములు

సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారి విరాళం	రు. 750-0-0
మదనపల్లి విద్యార్థులవసూళ్లు, విద్యార్థుల క్షామసహాయ సంఘం కార్యదర్శి టి. యస్. కృష్ణగారిద్వారా	రు. 700-0-0
పి. సత్తెయ్య సెట్టిగారు, విజయనగరం	రు. 116-0-0
ప॥ గో॥ జిల్లా కొవ్వూరు బోర్డు హైస్కూలు ఉపాధ్యాయుల సంఘం వసూళ్లు, సంఘపు కార్యదర్శి ద్వారా	రు. 22-7-0
కృష్ణాజిల్లా అవనిగడ్డ బోర్డు హైస్కూలు ఉపాధ్యాయుల వసూళ్లు	రు. 16-8-0
జమ్ములమడుగులో శ్రీ కృష్ణా నాటకమండలివారి నాటకప్రదర్శనపు వసూళ్లు భూపాలం వెంకటసుబ్బయ్యశెట్టి అండు బ్రదర్సు వారి ద్వారా	రు. 200-10-0
బాపట్లవసూళ్లు శ్రీ వై. పురుషోత్తంగారి ద్వారా	రు. 201-0-0
ఆంధ్రదేశరైతుప్రచారకదళం రైతునిధినుండి శ్రీ ఆలపాటి సూర్యనారాయణ చౌదరి (గోవాడ) గారి ద్వారా	రు. 100-0-0
చందోలు ఆర్యవైశ్యసంఘం శ్రీ అన్నవరపు లక్ష్మీనారాయణగారి ద్వారా	రు. 17-8-0
నిడుబ్రోలుబోర్డు హైస్కూలు విద్యార్థులు శ్రీ కె. వీరాస్వామిగారి ద్వారా	రు. 20-0-0
శ్రీ నోగినేనిలక్ష్మీనారాయణగారు నిడుబ్రోలు	రు. 5-0-0
పేమూరు రాఘవయ్య అండు సన్సు, నిడుబ్రోలు	రు. 5-0-0
కొత్తూరు సుబ్బారాయుడు సన్సు నిడుబ్రోలు	రు. 5-0-0
నిడుబ్రోలులో చిల్లరవసూళ్లు	రు. 7-8-0
వెల్లటూరు గ్రామం వసూళ్లు గ్రామ ఆంధ్రసంఘం కార్యదర్శి ద్వారా	రు. 19-0-0
ప॥ గో॥ జిల్లా జీడిగుంట, గోపవరం గ్రామాల వసూళ్లు శ్రీ తిల్లా ప్రకడ నారాయణమూర్తి గారి ద్వారా	రు. 18-8-0
లోగడ వసూలైన మొత్తం	రు. 8,481-1-8
వెరశి	రు. 10,685-2-8

అలహాబాదు, సెప్టెంబరు 18:—

బి. జి. హార్నిమను గారిపై అలహాబాదు హైకోర్టువారు దాఖలుచేసిన కోర్టు ధిక్కారం కేసు, బొంబాయి హైకోర్టు తీర్పు కాపీ రానందున, అలహాబాదు హైకోర్టులోని కేసు అక్టోబరు 11 వరకు వాయిదా వేయబడింది.

హిందుమత పునరుద్ధరణ

మదరాసు, సెప్టెంబరు 19:—

సర్ ఎస్. రాధాకృష్ణనుగారు, నిన్న సాయంకాలం త్యాగరాయనగరం రామకృష్ణమఠమను హైస్కూలునందు జరిగిన శ్రీ వివేకానంద చికాగోసభా వర్ధంతిసభకు అధ్యక్షతవహించి ఉపన్యసించుచు, వివేకానందుడు హిందూమతమును పునరుద్ధరించెననియు, చికాగోలో జరిగిన ప్రపంచసర్వమత సమావేశమునకు 1893 సెప్టెంబరు 11 తేదీన వివేకానందుడు పోవుటకు మదరాసునగరంవారు ఎక్కువ తోడ్పడిరి కావున, యీవూరులోనే ఆ యుదంతముయొక్క సువర్ణోత్సవము జరుపుట సమంజసముగ నుందనియు చెప్పిరి.

"వివేకానందుడు హిందూమతంచచ్చిపోకుండనియు, సజీవంగా నుండి, లోపాలు సవరించి, మానవకోటి వాస్తవికతాభివృద్ధికి తోడ్పడుననియు, ఆనభేలో చాటెను. మనదేశంలో విభేదా లెక్కువయిన యీ సమయమున స్వామి వివేకానందుడు తెలిపిన సత్యము గుర్తించాలి. మనం అనభవైక వేద్యం. ప్రేమ దానియొక్క బాహ్యచిహ్నము, సర్వమానవ సౌభ్రాతృత్వం లో దాని ఔన్నత్యం గోచరించును. వివేకానందుడు బోధించిన యీ సత్యమును గుర్తించి నాటిప్రకారం నడచుకొని భారతదేశానికి ప్రపంచానికి సేవచేయడమే వారిని గౌరవించడమగును" అని సర్ రాధాకృష్ణనుడు తెలిపెను.

కావలెను

ఎల్. ఐ. ఎం. డిప్లమా పొందిన ఒక డాక్టరు కావలెను. అనభవమున్నవారికి ప్రాముఖ్య మివ్వబడును. సమర్థత, ఉత్సాహముగలవారికి మంచి పురోభివృద్ధి కలదు. కావలసిన జీతము తెలుపుచు, దరఖాస్తులు యోగ్యతాపత్రములతో, దిగువ అడ్రసుకు పంపుకొనవచ్చును. బాబులు ఇంగ్లీషులోనే వ్రాయవలెను. The Manager, The Deccan Ayurvedashram Pharmacy Ltd, Sultan Bazaars, Hyderabad (Dn.)

ప్రకటన

కృష్ణాజిల్లా దిని తాలూకా, నాగాయిలంక కాపురస్తులు, శీమకుర్తి సుబ్బారావు అనువారు, మా కంపెనీలో నెం. 16815రు గల పట్టాను రు. 500 లకున్నూ, నెం. 21718 రు గల పట్టాను రు. 500 లకున్నూ పొందియుండిరి. వారు, మేము కొనగబడిన రెండు పట్టాలున్నూ పోయినవనియూ, డూప్లికేట్ పట్టాలను యివ్వవలసిన ధనియూ, కోరియుండిరి. కాబట్టి, ఈ తేదీ లగాయతు నెల దినములోగా, ఇందువిషయమై ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల మాకు తెలియజేయ గోరెదము. లేనియెడల, వారికి డూప్లికేట్ పట్టాలు జారీచేయబడును.

బందరు 17-9-43 } ఘార్జటి సుబ్రహ్మణ్యం, యాజ్ఞికుడు.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెని, లిమిటెడ్.

నియో-వరోల్

శరీరాన్ని, నరాలను బలపరచును. ఆకలి పెంచి రక్తం వృద్ధిపరచును. శరీరంలో బలమిస్తు, ఖనిజాలలోటును పూర్తిచేయు టానిక్కు. బలహీనాన్ని త్వరలో అంతమొందించి, రోగనిరోధకశక్తి కంగా, పెంచునే, మూర్ఛను కలుగజేసి, వైర్యాన్ని పోగార్చును. (1)

RAYMANN LABORATORIES, Post Box No. 12210, Calcutta.

హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.



ఈ దయాస్టేస్‌కు, తనకన్న 100 రెట్లు బరువుగల గట్టిపదార్థమును జీర్ణముచేయగల అద్వితీయ శక్తి వున్నది. జీర్ణదుష్టులని ఏర్పడిన అజీర్ణమునకు, ప్రేగులయందేర్పడిన దోషమువల్ల కలిగిన అగ్నిమాంద్యమునకు; సగము జీర్ణము అయిన గట్టిపదార్థము ప్రేగులయందు పులియుటవల్ల కలిగిన ప్రేగుల మంటకు ఇది తగినదిగా వుండు.

S. P. K—1-10.

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో, 114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

తపనాషి (క్వినోఫేజి) అనేక మంది సివిల్ సర్జనులచేతను ఐ. ఎం. ఎస్. ఆఫీసర్లచేతను నెత్తుటి పరీక్ష చేయబడిన తరువాత అన్నిరకముల మలేరియాజ్వరములకు 'క్వినైను' బదులుగా వాడవచ్చునని రుజువు కాబడియున్నది.
శర్మన్ మెడికల్ హౌస, లుధియానా
SHARMAN MEDICAL HOUSE, LUDHIANA. (Pb.)

కావలెను
సిగరెట్ల యేజన్సీ
గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను ఏజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి స్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పీ. పీ. గా పంపబడవు. B (2-82)
FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO. P. B. 330, LAHORE.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు, రాజమండ్రి.
ప్రకటన
ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.
ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

బెంగాల్ నాగపూర్ రైల్వే కం॥ లిమిటెడ్.
(ఇంగ్లాండులో స్థాపితం)
నోటీసు
పూజాశలవులు
యుద్ధ పరిస్థితులవలన ఈ సంవత్సరం దుర్గా పూజాశలవులకు మామూలు తగ్గింపు చార్జీలు యిచ్చుటకు వీలుబడదు.
ఇంతేకాకుండ రైళ్ల రాకపోకలు చాలాభాగం తగ్గించబడెను. పూజా శలవులలో ప్రత్యేక రైళ్లునడుపబడవు. ఉత్సవానికి ప్రయాణము చేయువారికి అధిక స్థలము ఏర్పాటు చేయబడదు.
తప్పని సరియైనవేగాని, పూజా శలవులలో ప్రయాణం చేయకుడు. యిది మీ మంచికొరకే.
కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.


ఇదే బాలుడు ఆరునెలలక్రితం
కడుపులో దారుణమగు లివర్ (చంటి పిల్లల కడుపులో బల్లల రుగ్మత) జబ్బుతో బాధపడుతూ ప్రాణాపాయస్థితి యందున్నప్పుడు, అమ్మవారి "లివర్ స్యూర్" వ్యాధిని పూర్తిగా నివారించి, యీబాలుని రక్షించినది. 36 సంవత్సరములపై గా యీ జబ్బుల నివారించుటలో ప్రసిద్ధిగాంచినది.
లివర్ స్యూర్
అన్ని చోట్ల అమ్మబడును.
జమిత్ వెంకటరమణయ్య & సన్స్,
మైలాపూరు, మద్రాసు.
జీ ఆఫీసు: బొంబాయి. బ్రాంచీలు: కలకత్తా, బాంబాయి, మదురా, తిరుచినాపల్లి, లక్నో, విజయనగరం.

గుంటూరు హిందూ కాలేజి హైస్కూలు

సౌమ్యపరిస్థితు లేర్పడినవి

గుంటూరు, సెప్టెంబరు, 17:—
నిన్నటి నుంచి హిందూకాలేజి హైస్కూలు విద్యార్థులు ఎప్పటి వలె తరగతులకు హాజరగుచున్నారు. నిన్న కమిటీ కార్యదర్శి, సభ్యులు, విద్యార్థి నాయకుల మీద నేలాటి చర్య తీసుకోమనియు, హెడ్ మాస్టరు శ్రీయుత గాలి నారాయణరావు గారి విషయము న ఆంధ్ర ఉపాధ్యాయుల పరిషత్తు అధ్యక్షులవారు పాటించు మా మిషపూడి రంగయ్యగారు నేమి తీర్పు గావించెదరో, అని ముగా కర్తరించెదమని వాగ్దానము చేసిరి. ఆ మిమ్మట విద్యార్థులు తరగతులకు హాజరైరి.
తత్పూర్వము శ్రీ మామిడిపూడి వెంకట రంగయ్య (ఆంధ్ర ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు) గారు, కాలేజి హైస్కూలు కమిటి వారిని కలసికొని నారాయణరావు గారిని, హెడ్ మాస్టరు, పదవిలోనుండి తీసివేయుటకు కారణములడిగిరి. కార్యదర్శి కమిటి సభ్యులలో కొందరు వీరితో ఆ విషయము ఎఱుకపరచి, తాము యీ విషయములో నేవిధముగా తీర్పు చెప్పెదరో ఆవిధముగా నే వర్తించ అంగీకరించిరి. శ్రీయుత గాలి నారాయణరావు గారు కూడా యీ పరిష్కారమునకు అంగీకరించుటకు తమ సమ్మతిమీర్వవలెనని కమిటివారు కోరిరి.
ఈ దినము ప్రశాంత పరిస్థితులు యేర్పడినవి. బడిపిల్లలు యథాప్రకారములతరగతులకు హాజరగుచున్నారు.

సంపాదకీయ లేఖ

దక్షిణాంధ్రులకు నివేదనం లేదా?

ఆంధ్రపత్రికా సంపాదకులకు!
ఆర్యా,
ఆంధ్రదేశములో ఒక భాగములో మన సోదరాంధ్రులు ఒకవంక క్షామముచే పీడింపబడుచుండ, ఆంధ్రదేశమునకు పైట పడియుండుభాగములలో మరొకవంక మన దక్షిణాంధ్రసోదరులు నేడు మాతృభాషా వికాసము పొందక అవయవ స్ఫూర్తిలేక, వికృతాకారములతో కుంటుపడియున్నారు. విద్యలేక అజ్ఞానవంతులై జీవచ్ఛవంబులవోలె తిరుగుచున్నారను విషయము వెంటనే వెనువెంటనే—గమనింపతగిన విషయమైయున్నది. ఎట్లు మన రాయలసీమవాసులు మన సోదరాంధ్రులని అభిమానముతో తమ సర్వస్వమును వెలిపుచ్చి వారి భాగోన్నతికి ఆంధ్రమహాసభవారు కృషిచేయుచున్నారో అట్లే మాతృభాషలోపించి, భాషాకీయపడితులై గాలితిత్తులంబోలు తిరుగుచుండు భాషాక్షామపీడితులను దక్షిణాంధ్రసోదరులకడకంపుటను బాపుట ఆంధ్రమహాసభవారికి మరియొకటి కాదు.
ఆంధ్రమహాసభ కడచిన సంవత్సరము ఆఖరు మాసములయందు శ్రీ లేకమళ్ల రామచంద్రరావుగారి కార్యదర్శిత్వము క్రింద చేసిన "దక్షిణదేశము యావత్తు ఆంధ్రప్రచారము చేయు నిమిత్తము మున్ముందు ఒక్కలాను తీసికొని అచ్చట ప్రచారము జేయువారికి తోడ్పడుటకును, వారికి బలము గల సహాయము చేయుటకును 'దక్షిణాంధ్ర ప్రచారకనిధి' అను ఒక నిధిని సమకూర్చి దక్షిణదేశమున ప్రచారమునకు తోడ్పడుటకు ఈ సభవారు సిద్ధపడియున్నారు." అను తీర్మానమును ఇచ్చుట మహాసభవారికి జ్ఞాపకము చేయుచున్నాము. తీర్మానము సోదరభావముతో తలకించుచో ఇది యొక్క పెద్దగా గనపడజాలదు. రాయలసీమ ఉమనివారజాగ్రత్తు అన్నటి ఆంధ్రులకు తోడ్పడుటకు ఎంతో ప్రస్తావనను మహాసభవారు వసూలు జేసిరి; జేయుచున్నారు. అగ్రాసనాధిపతులు లక్ష రూపాయల వసూలుచేయవలయు నని తీర్మానించుటయు ఎంతో గొప్పకార్యము, గొప్ప కైంకర్యము కూడను. అంతటి గొప్ప కైంకర్యముతో బాటు దక్షిణాంధ్ర సోదరుల బాధలను తీర్చుటకు ఆంధ్ర మహాసభవారు, ఒక మార్గమును వెదకకూడదా? తమ సోదరులను తీర్చుటకు లక్షరూపాయలు సంపాదించు ఆంధ్ర మహాసభ తన సోదర పుట్టువులను దక్షిణాంధ్ర సోదరులపైన దయ మార్గములను పరిశీలించక, నిర్లక్ష్య భావముతో కాలము కడపుచుండు విధిని మార్గము మిక్కిలి చింతింపవలసిన విషయమైయున్నది. బందరులో ఈవిషయమై కొన్ని తీర్మానములు జేసిరి అ తీర్మానములను అచ్చువేసిరి. ఏకారణములచేతనో ఆంధ్రమహాసభ సమీక్షలు కలిగి దక్షిణాంధ్రుల ప్రస్తావములు అంతటితో ఆగిపోయినవి. ఇది దక్షిణాంధ్రుల దౌర్భాగ్యము కదా! లక్షలు వద్దు! కలుపవద్దు!! నూరులు ఇచ్చికూడ తమవారిని సిద్ధపరించి తమతో చేర్చుకొనుటకు ప్రజ్ఞలేని ఆంధ్రమహాసభ వారియొక్కగాని, మరి ఆంధ్రసోదరుల యొక్కగాని అభిమానము నిజమును అభిమానమేనా అని సంశయించుటకు తావొసగుచుండును కదా? గాన ఆంధ్రమహాసభవారు ఈ అపవాదమునకు లోపడక సకాలమున తమ సోదరబృందమునకు తగిన రీతిని సహాయపడి దక్షిణాంధ్ర ప్రపంచములో ప్రచారమునకు తోడ్పడి వారిని తమతో కలుపుకొనుటకు ప్రయత్నింతురు గాక! బళ్లారి ఆంధ్రమహాసభవారు ఈ విషయమును గమనింతురు గాక.
సాధు వరదరాజంపంతులు,
తిరునల్వేలి.

వెనుకొండ తాలూకాలో క్షామ కేంద్రాలు

వర్షంలేనందువల్ల పంటలు చెడుచున్నవి

వెనుకొండ, సెప్టెంబరు 16:—
ఇప్పటి వరకు ఈ తాలూకాలో పంటలకు అనుకూలమగు వర్షము లేమియును కలుగకున్నది. ఈ తాలూకాలో కుప్పిక పంటలు, పందు ఆశ పూర్తిగ పోయినది. ఇక తిరిపంటల విషయము వ్రాయనక్కరలేదు. వర్షమువచ్చు సూచన లేవియూ కానరాదు.
ఈ తాలూకాయందు 8 ఫిర్కాలయందును, క్షామనివారణ కేంద్రములు పనిచేయుచున్నవి. బుక్కపట్టణము, కొత్తచెరువు కేంద్రములయందు, సుమారు 3, 4 వేల కూలీలు పనిచేయుచున్నారు. రాను రాను సంఖ్య పెరిగిపోవుచున్నది. ఈ నెల 8 వ తేదీయందు కొద్దం ఫిర్కాయందు, కొద్దంకపమీపమున, గొడ్డు పని ప్రారంభమైనది. ఇక్కడ కూడా, కూలీల సంఖ్య దిన దినము పెరుగుచున్నది. కూలీలకు ధాన్యరూపకముగా కూలి యివ్వబడుచున్నది. ఈయూరి చెరువుకట్ట కాలువ పరిశీలన చేయుటకు కలెక్టరుగారు, ఉత్తరువు నొసంగినందున, ఈ నెల 15 నుండి పనిప్రారంభమైనది. ఈ పని కంట్రాక్టుకు యివ్వబడినది. చెరువు చాల పూడియున్నందున, పూడు, సుమారు 2, 3 అడుగులు తీయుట చాల అవసరమని, యిదివరలో ప్రభుత్వమువారికి, తెలియపరచబడినది.

గుంటూరుజిల్లా వ్యవసాయకూలీల మహాసభ

చేతిపూడి, సెప్టెంబరు 16:
పైమహాసభ చేతిపూడిలో ఈ నెల 14, 15-వ తేదీలలో కాబోతు రామస్వామి గారి అధ్యక్షతను జరిగినది. కుడితిపూడి సత్యనారాయణగారు పతాకోత్సవం జరిపారు. పుచ్చలపల్లి సుందరయ్యగారు సభాప్రారంభోత్సవం జరిపారు. జిల్లాస్థాయి వ్యవసాయకూలీ సంఘానికి కాబోతు రామస్వామిగారు అధ్యక్షులుగను, యస్. పి మల్లికార్జునశర్మగారు కార్యదర్శిగను కుడితిపూడి సత్యనారాయణగారు సహాయకార్యదర్శిగను మరి 8 మంది కార్యకర్తసభ్యులుగను ఎన్నుకోబడిరి.

శ్రీ॥ శే॥ బుడారు సిలన్నగారు

నంద్యాల, సెప్టెంబరు 16:—
చాగలమర్రి గ్రామ కాంగ్రెసువాదియగు గత సంవత్సరమున ఆత్మోపణకర కరపత్రమును తన యింటియందుంచుకొని యుండిరనుండియారక్షణ చట్టముక్రింద శిక్షింపబడుటయు శ్రీయుత బండారు నీలన్నగారు శరీరారోగ్య కారణములచే శిక్షపూర్తిగా పూర్వమే ప్రభుత్వమువారు జైలునుండుదల గావించియుండిరి. గాని తమ వ్యాధి తీవ్రమై వారు కొలదిరోజుల క్రితము చాగలమర్రి గ్రామమున మరణించిరి.

మసోలినివిజ్ఞప్తి

(1 వ పేజి తరువాయి)

చేయు వర్షలు జూలై 25 తేదీ అనంతరము గైకొనబడెను. యుద్ధము జరుగుచున్న సమయమున ఈ వర్షలకు బాధ్యులెవ్వరో నిర్ణయింప వీలులేదు.

సావాయి రాజకుటుంబముపై ఆరోపణలు

పాట్రికి క్రొత్తపేరు పెట్టు విషయమై వీరు వారోపవాదములు గావించుచున్నారు. కూటి నూటికి పరిపాలనకు ఆటంకములు కలిగించినవారును, సాంఘికాభివృద్ధిని, జాతీయాభివృద్ధిని, సామ్రాజ్యాభివృద్ధిని పైతము అడ్డుపట్టప్రయత్నించినవారును వీరే. మనమట్లనరాదు. మనబాధ్యతల నన్నిటిని నిర్వహించునము సిద్ధముగా నున్నాము. ఇతరులు, రాజుగారితో సహా నందరు తమబాధ్యతలను నిర్వహింపవలెనని మనము కోరుచున్నాము. రాజుగారి సంగమంతయు నిష్ఫలము బయటబడినది. రాజు రాజ్యపరిత్యాగము చేయవలెనని ఇటాలియను ప్రజలలో నత్యధిక సంఖ్యాకులు కోరుచున్నారు. కాని ఆయన అట్లు చేయలేదు. కనుక ఆయన పైకి గనిన వర్షగైకొనవలెను. యుద్ధం ప్రారంభమైనది లగాయతు రాజకుటుంబము ప్రజలను నిరుత్సాహపరుచుచుండెను. జర్మనుకు ప్రతికూలముగా ప్రచారము గావించుచుండెను. యుద్ధములో వారు శ్రద్ధ గైకొనలేదు. దక్షిణసేవల అధిపతిగా నుండి యిచ్చను యువరాజు వెళ్లి బుచ్చియుండెను కాని ఆయన యుద్ధరంగములో నెప్పుడు అగపడియుండలేదు. సావాయిరాజ కుటుంబము బడాగ్లియోనును, ఫీరులును కొందరు సేనాపతులతోను, ఫాసిస్టుపార్టీయందలి కొందరు ద్రోహులతోను కలిసి నాపై తిరుగుబాటు సాగించిరని యిప్పుడు నాకు నిశ్చయమైనది.

కఠిన్నమైన సంధి షరతులు

యుద్ధ విరామమునకు రాయబారములు జరుపవలెనని నా అభిప్రాయమగినదో వెంటనే బడాగ్లియోకు అధికారమిచ్చితిని నిస్సంశయము. ఇందువిషయమైన నా అభిప్రాయము పూర్వమే సావాయి రాజకుటుంబమునకును ఇంగ్లండుకును రాయబారములు జరుపుమనెను. ఈవిధముగా రాజుగారు జర్మనీకి ద్రోహము చేసిరి. యుద్ధ విరామ సంధి పరంబడిక జరిగిన తరువాత గూడ రాయబారములు జరుగుట లేదని ఆయన చెప్పుచుండెను. 20 సంవత్సరముల క్రిందట నేను పతనమునుండి రక్షించిన రాజకుటుంబవారే యిప్పుడు దేశములో సైనికశాసనమునకు కారణములచేసి శిక్షపూర్తిగా పూర్వమే ప్రభుత్వమువారు జైలునుండుదల గావించియుండిరి. గాని తమ వ్యాధి తీవ్రమై వారు కొలదిరోజుల క్రితము చాగలమర్రి గ్రామమున మరణించిరి.

ల బాలను తీర్చుటకు లక్షరూపాయలు సంపాదించు ఆంధ్ర మహాసభ తన సోదర పుట్టువులను దక్షిణాంధ్ర సోదరులపైన దయ మార్గములను పరిశీలించక, నిర్లక్ష్య భావముతో కాలము కడపుచుండు విధి మార్గము మిక్కిలి చింతింపవలసిన విషయమైయున్నది. బందరులో ఈవిషయమై కొన్ని తీర్మానములు జేసిరి ఆ తీర్మానములను అచ్చువేసిరి. ఏకారణములచేతనో ఆంధ్రమహాసభ సమీక్షలు కలిగి దక్షిణాంధ్రుల ప్రస్తావములు అంతటితో ఆగిపోయినవి. ఇది దక్షిణాంధ్రుల దౌర్భాగ్యము కదా! లక్షలు వద్దు! కలుపవద్దు!! నూరులు ఇచ్చికూడ తమవారిని సిద్ధపరించి తమతో చేర్చుకొనుటకు ప్రజ్ఞలేని ఆంధ్రమహాసభ వారియొక్కగాని, మరి ఆంధ్రసోదరుల యొక్కగాని అభిమానము నిజమును అభిమానమేనా అని సంశయించుటకు తావొసగుచుండును కదా? గాన ఆంధ్రమహాసభవారు ఈ అపవాదమునకు లోపడక సకాలమున తమ సోదరబృందమునకు తగిన రీతిని సహాయపడి దక్షిణాంధ్ర ప్రపంచములో ప్రచారమునకు తోడ్పడి వారిని తమతో కలుపుకొనుటకు ప్రయత్నింతురు గాక! బళ్లారి ఆంధ్రమహాసభవారు ఈ విషయమును గమనింతురు గాక.
సాధు వరదరాజంపంతులు,
తిరునల్వేలి.

జీవిత బీమా కు
బాంబే మ్యూచుయల్
లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
బాంబే మ్యూచుయల్ బిల్డింగు
హార్నబీరోడ్ బాంబాయి
ఇండియాలో పురాతన బీమా సంస్థ
చీఫ్ ఏజంట్లు: ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్., సేలం.

హుచేసెను. ఇట్టి ద్రోహము చేసియుండుటచే ఇటాలియను లెవ్వరు రాజరికమును నమ్ముటలేదు. ఏనను యిందువల్ల ఇటలీ ప్రజల ఐకమత్యమునకట్టి భంగము కలుగలేదు. తమపై మోపబడిన బాధ్యతలను నిర్వర్తింపజాలని రాజరికము అసలు ఉండనే కూడదు. ఇటలీ గేరకమైన సమయమునందరళ ఇటాలియను ప్రజలకు రాజరికముపైనున్న అభిమానముకంటె రిపబ్లికను ప్రభుత్వవిధానముపై యెక్కువ అభిమానముండెను. రిపబ్లికను పార్టీ నాయకులను మాజీ విదేశీయులగ రాజులను ప్రతిఘటించి పోరి ఇటలీని వీరుడుచేసెను. మన మేర్పరుపదలచుచున్న పరిపాలనము జాతీయము, సోషలిస్టు పరిపాలనమైయుండును. ఫాసిజము అను పదమునకు అసలు అర్థమిదియే. కనుక మన మేర్పరుచు పరిపాలన ఫాసిస్టుపరిపాలనమైయుండును మన ఉద్యమము నిరాఘాటముగా సాగగలదను ఆశతో మేము ఈ క్రింది సూత్రములను నిర్వచించుచున్నాము. (1) మరల జర్మనీ, జపాను మున్నగు మిత్రులతో కలిసిపోరాడుట. మన చరిత్రయందలి అవమానకరమైన ఒకఘట్టమును రక్తముతోనే మనము తుడిచివేయగలము. (2) సైనిక పునర్నిర్మాణము. ఈ నిర్మాణమునకు 'మిలిషియా' కేంద్రముగా నుండును. తమ నమ్మకములకై పోరాడువారే జయింపగలరు (3) ద్రోహులను, ముఖ్యముగా జూలై 25 తేదిన క్రొత్త ప్రభుత్వములోచేరి శత్రువులకు లొంగినవారిని నాశనముచేయుట (4) ధనస్వామ్యముపై నాధారపడియున్న రాజ్యములను నాశనముచేసి 'సోషల్' పద్ధతులపై క్రొత్త వ్యవస్థ నేర్పరుచుట.

అనుచరులకు ఉద్బోధ

బ్లాక్‌షర్టులను, వారిని భక్తితో నమ్మియుంచువారును మరల ఆయుధములు ధరింపవలెనియు పనిచేయవలెననియు కోరుచున్నాను. మనము లొంగిపోయినందుకు శత్రువు సంతసించుచుండుటవల్ల శత్రువు కిదివరకే జయము కరతలామలకమయ్యెనని తలపరాదు. అంతిమవిజయము కలుగువరకు మన మిత్రులను జర్మనీ జపానులు, పోరాడుచునే యుందురు. బ్లాక్‌షర్టులందరు రణరంగములో నసేక సాహసకార్యములుచేసి తమ పటాలములో చేరవలెను. ఫాసిస్టులు తమ తమ పటాలములలో చేరవలెను. మన పట్టణములనుండి శత్రువుల విమానదాడులను తరుగగొట్టిన వైమానికులు, పనివారును శిల్పులును తమతమ పనులలో చేరవలెను. ఈ పోరాటముద్వారా నేర్పడు పరిపాలనను మాకు యిష్టమయిన పరిపాలనగా నంగీకరింతురో యెవ్వరివల్లను ఉపద్రవము కలుగకుండునను దానిని రక్షించెదను. మన ధైర్యసాహసములవలనను, మన విశ్వాసములవలనను మన సంకల్పబలమువల్లను ఇటలీకి గొప్పదనము కూరుతును. ఇది కేవలము ఆశయని మీరు తలపరాదు. నిశ్చయమని తలపవలెను. చిరకాలము ఇటలీ జీవించియుండుగాక! చిరకాలము క్రొత్త ఫాసిస్టు రిపబ్లికన్ పార్టీ జీవించుగాక!

ఉపన్యాసము ఘాటుగాలేదు

లండను, సెప్టెంబరు 19:—
ఒక రేడియోస్టేషనునందలి రాయిటరు విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—
గతరాత్రి రేడియోలో వినపడినది ముసోలిని కంఠమే. ఏనను యిదివర కాయన చేయుచుండిన ఉపన్యాసముల ఘాటుదానిలో లేకపోయెను. పూర్వపు రోజులలోవలె ఆయనకేకలను గర్జనలనువిన శ్రోతలు లేకపోవుటయే ఇందుకు కారణము చాలా జాగ్రత్తతో తయారుచేయబడిన పాఠమే ప్రసారము చేయబడెను. జర్మనీ, ఇటాలియను స్టేషనులనుండి అది బ్రాడ్‌కాస్టు చేయబడెను. కాని కాలములో కొంత తేడాయుండెను. ఇందువల్ల ఒక పాఠము ననుసరించి మరియొక పాఠమును రికార్డుచేసిరని స్పష్టమగుచున్నది.

డ్యూసు హిట్లరు దర్శనముచేసెను

బర్లిను, సెప్టెంబరు 19:—
విడుదలయైన వెంటనే డ్యూసు హిట్లరు దర్శనముచేసి, ఆయనతో కొన్నాళ్లు గడిపెనని హిట్లరుమకాముండి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, సెప్టెంబరు 20 -
(531 పాలీ బాలీ 1-కి ఎక్సు పోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం పెషిక్ పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	81-10-0	86-0-0
,, బజారుధర ,,	88-0-0	90 0-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం ప్లాపులేదు

ఎక్స్‌పెల్లర్	175-0-0	176-0-0

టెంకాయనూనె 88 పౌనులు గల

డబ్బా 1-కి	16-6-9

ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం 210-0-0

వక్కర

కొన్నూరు	48-15-3	46-5-9

R.
మీ రేషను కార్డును జాగ్రత్తగా పుంచుకొనండి
ఒకవేళ మీరు దానిని పోగొట్టుకుంటే వెంటనే మీ అసిస్టెంటు రేషనింగు ఆఫీసరుగారికి తెలియజేయండి.

సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

శ్రీ మురళీ కృష్ణాపిక్చర్సు కర్నూలువారి తెనుగుచిత్రం
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి విశ్వరూపం

Silpakalanidhi, Kavi Director K. V. PANAKALA RAO
ముద్రణమందు పదంబరునెలలో మూడింట ప్రారంభం. శ్రీయుత కె. వి. పానకాలరావుగారు డైరెక్టరు సూపర్‌విజన్ డైరెక్షన్ మాస్టర్ వేలుగారు, ప్రొడ్యూస్ శ్రీయుత ఆంధ్రసైన్ ఎం. వి. నాగరాజుగారు.—పాత్రధారులు— J. వారుగారు పద్మగారు K. కనకవల్లితాయారుగారు, M. కమలంగారు మాధ్యాపురం, జిల్లాగారు కామాక్షి దేవిగారు, K. R. పూర్ణకుమారిదేవి, కమలకుమారి, ఎలూరు రత్నాబాయి, K. V. P. Row, E. గోవిందరావు, M. వేణు, K. R. మోహన్, M. V. నాగరాజు, A. అప్పన్న, భూతిశ్యాలరావు, J. ప్రసన్నాంజనేయులు, A. లక్ష్మీనారాయణభాగవతార్, T. శ్రీనివాసులు, B. V. రావు, I. శ్రీనివాసరావు, G. ఆంజనేయదాస్యులు తదితరులు—
పుత్తరప్రత్యుత్తరములకు శ్రీ మురళీ కృష్ణాపిక్చర్స్ ఆఫీసు, వంగోలు, గుంటూరుజిల్లా.

అద్ది ప్రతులు ప్రింటుకాబడినవి. త్వరపడుడు.
— అనుభవ —
హోమోపతి పశువైద్యచింతామణి
గ్రంథకర్త:—డాక్టరు శ్రీ బి. యల్. నారాయణరావు.
పీఠికకర్త:—డా॥ లంక రామారావు (ప్రిన్సిపాల్ H. M. కాలేజి, కాకినాడ.)
ఇది శాస్త్ర సమ్మతమును, అనుభవ పూర్వకమును, వ్రాయబడిన అమూల్య గ్రంథము. ఇందు హోమోపతి చికిత్సలేగాక, ఆంగ్ల, ఆయుర్వేద చికిత్సలును తెలుపబడినవి. నోరులేని పశుజాతికి నిరపాయకరమగు చికిత్స చేయదలచు, ప్రతి హోమోపతి, ఆయుర్వేదవైద్యునకు అత్యవసరమైన గ్రంథరాజము. హోమోపతి మెడికల్ కాలేజివారి పాఠ్యగ్రంథము. దీని వెల రు 4-0-0 లు. హోమోపతి మెడికల్ హాల్, చోడవరం, S. O. కింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0
ఆయుర్వేదభూషణ, పీటూరి నారాయణదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పబొమధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసెడి.

"డాక్టర్ మహాంబ్స్ వైట్ పిల్సు" నుపయోగించి
నిజమైన దాంపత్య సౌఖ్యమును చవిచూడండి.

యౌవనంలో మీరు తప్పుత్రోవలలో పడి మీ శక్తిని నోల్పోయినట్లయితే "డాక్టర్ మహాంబ్స్ వైట్ పిల్సు" నుపయోగించి మీ రాశక్తిని తిరిగి పొందవచ్చును సందేహం లేదు. ఫలితములకు గ్యారంటీ కీటిని మీరు సక్రమంగా సేవిస్తే మీ శరీర తత్వంలో అత్యద్భుతమైన మార్పు కలుగుతుంది. మీ శరీరమునకు తిరిగి యౌవనం వచ్చి, ఒక నూతన శక్తితో తేజరిల్లుతారు. నిద్రలేమి, స్వప్నస్ఖలనం, నరాల దౌర్బల్యం, మూత్రజాడ్యం, జ్ఞాపకశక్తి నష్టం మొదలైన రోగాలకు "డాక్టర్ మహాంబ్స్ వైట్ పిల్సు" నమ్మకమైన దౌషధం. ఒక పెట్టెలో మంచి శక్తివంతమైన పది మోతాదులుంటాయి. రోగములను పూర్తిగా కునచ్చడానికి అవి చాలును. నేడు "డాక్టర్ మహాంబ్స్ వైట్ పిల్సు"ను ఉపయోగించండి; రోజురోజుకు మీ దాంపత్య సౌఖ్యమెటు అభివృద్ధి అవుతుందో మీరుకొండి. వల రు. 10/- తిపాలాభాస్త్రీ ప్రత్యేకము. మంచి కమిషను లందరికివద్దనూ అమ్ముబడును. నం. I.
ఏజంట్లు: అప్పా అండ్ కంపెనీ, 216, సైనాబజారురోడు, మద్రాసు.

రామచంద్రారెడ్డి కమిటి సిఫార్సులు

మద్రాసు ప్రభుత్వమునకు పంపుటకు నిర్ణయము

ఆంధ్రసభ కార్యవర్గ స్థాయిసంఘ సమావేశాల తీర్మానాలు

చెన్నపురి, సెప్టెంబరు 20:—

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయగారి అధ్యక్షతను నిన్న ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశము మైలాపూరు శ్రీ బాగ్‌లో జరిగెను. సభ్యులు 33 మంది హాజరైరి. దీనికి పూర్వం కార్యవర్గ సమావేశం జరిగియుండెను. శ్రీ బులుసు సాంబమూర్తిగారు ప్రత్యేకాహ్వానముపై విచ్చేసిరి. శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు ఈ సభలు క్రమంగ సమావేశపరుపబడలేదనియు అందువల్ల వాటిని వాయిదా వేయవలెననియు బొంబాయినుంచి తంతిద్వారా తెలియజేసిరి.

అధ్యక్షుని రూలింగు

స్థాయిసంఘ సమావేశము నిబంధనల ననుసరించి కార్యవర్గమును సంప్రదించక సమావేశపరచుట క్రమ విరుద్ధమని శ్రీ తట్టా వెంకటరాఘవాచారిగారు ఆక్షేపణ తెలిపిరి. శ్రీమల్లెల శ్రీరామమూర్తిగారు ఈ సమావేశము ఆచారము ప్రకారము నడుపనున్నారా లేక నిబంధనల ననుసరించి నడుపనున్నారా అని అడుగుచూ రెండవ సందర్భమే అయినచో ప్రస్తుత సమావేశము అశాస్త్రీయమే యగునని రి.

ప్రతాపగిరి వెంకటసుబ్బారావుగారు నిబంధనలు సమగ్రముగ లేవనియు, కార్యకర్తలను సంప్రదించి సభను పిలువవలె ననుచు నిబంధన యున్నమాత్రమున అధ్యక్షుడుగాని, అధ్యక్షుని ఆజ్ఞమేరకు కార్యదర్శిగాని సభ పిలువరాదను నిబంధన లేనంతవరకూ అట్టి ఆక్షేపణ నిలువదనియు, పైగా సమావేశపరచు అధికారము ఏ సంస్థలోగాని అధ్యక్షునికే అంతర్గతముగా నున్నదనీ, వారికి సంపూర్ణ అధికారము ఉన్నదనిరి. ఇక ముందు వెనుకటివలెగాక కార్యదర్శి మెలకువతో వ్యవహరించవలెనని వి. ఎల్. శాస్త్రిగారనిరి. అంతట అధ్యక్షులు సభను సమావేశపచుటకు తమకున్నదనియు సమావేశము సక్రమమని రూలింగ్ నిచ్చిరి.

రామచంద్రారెడ్డి కమిటీ సిఫార్సులు

కార్యదర్శి శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు రామచంద్రారెడ్డి కమిటీవారి సిఫార్సులను సభ్యులకు అందజేయలేకపోయినందుకు మన్నింపవేడుకొనిరి. పిమ్మట కమిటీవారి ప్రధాన సిఫార్సులను సాకల్యముగ చదివి వినిపించినమీదట రామచంద్రారెడ్డి కమిటీవారి సిఫార్సులను ప్రభుత్వమునకు పంపుటకు అధ్యక్షులకు సభవారు అధికారము నిచ్చిరి.

శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు 4-2-1933 వ తేదీన ఆంధ్రపత్రికలో రాయలసీమ ప్రాజెక్టులసందర్భమున తాము వ్రాసిన సమగ్రమగు వ్యాసమును ఉదహరించుచూ తుంగభద్రా ప్రాజెక్టుపేరిట ఎన్నిఏండ్లుగనో చాల లాభప్రదమైన ఇతర ప్రాజెక్టులు నిలిపివేయవలెనియు, వెలుగోడు, సంగమేశ్వరము, గాజులదిన్నె, కృష్ణాపురము, అప్పుకున్నను ప్రాజెక్టులిందుకు తార్కాణమనియు, కర్నూలు కడపకాలువను భద్రప్రణాళికము ఆగిపోయినవనియు, తుంగభద్ర ప్రాజెక్టుపేరిట పిటిని ఆపవలసిన అవసరము లేదను విషయము కమిటీవారి సిఫార్సులపు చేర్చవలెనని తెలిపిరి. సభవారందు కంగీకరించిరి.

స్థాయిసంఘ తీర్మానములు

స్థాయిసంఘమువారి రీక్రింది తీర్మానములు చేసిరి.

(1) కార్యనిర్వాహకవర్గమువారి తీర్మానమును యీసభవారు ఆమోదించుచు శ్రీరామచంద్రారెడ్డి కమిటీవారి రిపోర్టును ప్రభుత్వమువారికి స్థాయిసంఘ సభ్యులకు అందజేయుటకు అధ్యక్షులకు అధికారమియ్యవలెను తీర్మానించడమైనది.

(2) అనంతపురంలో జరిగిన కార్యకర్తలవారు యేర్పాటుచేసిన మొత్తములుపోను అదనముగా వసూలయిన యాసత్తు మొత్తములో బల్లారిజిల్లా వారికిన్ని, అనంతపురంజిల్లా వారికిన్ని రెండేసివేల రూపాయలు తొక్కువగా యియ్యవలెనని నిల్వసొమ్ము అయిదు జిల్లాలవారికిన్ని సమానభాగములుగా పంచిపెట్టుటకు అధికారము యివ్వడమైనది. యీ సొమ్ము యీవత్తు ఉచితప్రకారదానమునకై వినియోగింపవలెను.

(3) ఖద్దరు ఉత్పత్తికి గాక మిగతా అవసరముల నిమిత్తమై ప్రత్యేకించబడి జిల్లాలవారిగా ఇవ్వబడిన సొమ్ము అవసరమని తోచిన రీతిని వినియోగపరచుటకు జిల్లా రిలీఫ్ సంఘములవారికి సర్వ అధికారము ఇవ్వడమైనది.

డెలిగేట్ల నిబంధనలు

(4) బల్లారి మహాసభకు ప్రతినిధి అగుటకు ఆంధ్రమహాసభ ప్రాథమిక సభ్యుడుగా యుండవలెను. పదివేల జనాభాకు ఒక ప్రతినిధి చొప్పున కోస్తాజిల్లాలకును, అయిదువేల జనాభాకు ఒక ప్రతినిధి చొప్పున గాయలసీమ జిల్లాలకును ఎన్నిక అధికారము యివ్వడమైనది.

కన్వీనర్ల నియామకం

డెలిగేట్ల యేర్పాటు యీ క్రింద వివరించిన ప్రకారం జరగవలెను.

జిల్లాసంఘములు యిదివరకే ఏర్పడిన చోట్లలో సదరు జిల్లా కార్యదర్శులవద్దనుండిన్ని లేనిచోట్ల కన్వీనర్ల ఏర్పాట్లు ననుసరించిన్ని ప్రతినిధి పట్టికలు బల్లారిమహాసభ ఆహ్వానసంఘాధ్యక్షులకు మహాసభ సమావేశమునకు చేరవలెను. ఏ జిల్లానుండిగాని ప్రతినిధుల పట్టిక సకాలమునకు రాని యెడల ఆ జిల్లా ప్రతినిధుల పట్టిక మహాసభ కార్యదర్శిగారు అవకాశముగల వారితో సంప్రదించి తయారుచేసి ఆహ్వానసంఘ అధ్యక్షులకు అందజేయుటకు అధికారము యివ్వడమైనది.

ప్రతినిధి రుసుము

ప్రతినిధి రుసుము రూ 2-0-0 నిర్ణయించడమైనది.

5 బల్లారి మహాసభకు నూతన స్థాయిసంఘ సభ్యుల యెన్నికలు జరిగి పట్టికలు కార్యాలయమునకు అక్టోబరు 10 వ తేదీలోగా చేరవలెను.

నిబంధనల సవరణ కొరకు ఉపసంఘం

6 ఆంధ్రమహాసభ నిబంధనలను సవరించి నూతనముగా నిర్మించుటకు (1) శ్రీ బులుసు సాంబమూర్తిగారు (2) గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు (3) గిడుగు సీతాపతిగార్లను కమిటీగా యేర్పరచి యిందు మొదటివారిని అధ్యక్షులుగా నియమించడమైనది

యీ కమిటీవారి నూతన నిబంధన నిర్మాణము బల్లారిలో జరుగబోవు మహాసభ సమావేశమునకు పూర్వము కార్యాలయమునకు పంపి చదవవలసినదిగా కమిటీ అధ్యక్షులను శ్రీ సాంబమూర్తిగారిని కోరడమైనది. శ్రీసాంబమూర్తిగారి అధ్యక్షతకింద కమిటీవారు తయారుచేయబోవు నూతన నిబంధన నిర్మాణము అభివృద్ధిచేసి సభ్యులకు అందచేయుటకుగా సమారు 500 కాపీలు అచ్చొత్తించుటకు తీర్మానించడమైనది.

గుంటూరుజిల్లా తగవువరిష్కారం

గుంటూరుజిల్లా స్థాయిసంఘసభ్యులను, డెలిగేట్లను ఎన్నుకొనే సందర్భంలో శ్రీ కోమర్రి లక్ష్మీపతిరావుగారిని కన్వీనరుగా నియమించుచు కార్యవర్గమువారి తీర్మానము స్థాయిసంఘమువారు గ్రుడ్డిపరచడమయినది. శ్రీ లక్ష్మీపతిరావుగారు పంపించే స్థాయిసభ్యులపట్టిక మన్నించుటకు సైతము అంగీకరించడమైనది.

కృష్ణాజిల్లా తగవు తీర్పు

కృష్ణాజిల్లా ఆంధ్రమహాసభ తగవుల పరిష్కరించుటకు కార్యవర్గమువారు శ్రీ పున్నయ్యశాస్త్రి, శ్రీ ప్రతాపగిరి వెంకటసుబ్బయ్యగారలు విచారణకర్తలుగ నియమించబడినందున వారు తమ రిపోర్టును కార్యవర్గమునకు పంపినమీదట దానిపైవారు తగు చర్య గైకొందురనియు, శ్రీ కోమర్రి లక్ష్మీపతిగారిని కృష్ణాజిల్లాకు కన్వీనరుగ ఖాయపరచడమైనదనియు తీర్మానించి.

డెలిగేటుచేయు అధికారం

7. సమావేశకర్తలకు అవసరమని తోచినచో తమ అధికారమును తాము నియమించినవారికి డెలిగేట్ చేయుటకు అధికారము యివ్వడమైనది. కాని సమావేశకర్తల సంతకములతో వచ్చిన జాబితాలు మాత్రమే అంగీకరించబడును.

కన్వీనర్లు

స్థాయిసంఘసభ్యులు డెలిగేట్ల ఎన్నికల సందర్భమున ఉ॥ విశాఖజిల్లాకు శ్రీ పి. ఎల్. ఎన్. రాజుగారిని మద్రాసుకు శ్రీ తట్టా వెంకటరాఘవాచారిగారిని కార్యవర్గమువారు కన్వీనర్లుగా నియమించిరి.

బల్లారిఆహ్వానసంఘాధ్యక్షుని విజ్ఞాపన

బల్లారిలో జరుగబోవు ఆంధ్రమహాసభకు ఆహ్వానసంఘమువారు చురుకుగ ఏర్పాట్లు చేయుచున్నారనియు, డెలిగేట్లను పంపుటలోనూ ఇతరవిధములైన సర్వసహాయమును చేయుటకు ఆంధ్రజిల్లాల అన్ని మండలముల వారును ఆత్యంతము తోడ్పడవలసినదిగను సమావేశంలో ఆహ్వానసంఘాధ్యక్షులు ప్రార్థించిరి.

కార్యవర్గ తీర్మానములు

(1) శ్రీ రామచంద్రారెడ్డి కమిటీవారి రిపోర్టు చదువడమైనది. శ్రీ రామచంద్రారెడ్డి కమిటీవారి రిపోర్టులోని అమూల్య సూచనలకు కమిటీవారికి వందనము లర్పించుచు సదరు రిపోర్టును ప్రభుత్వమువారికి ఆధ్యక్షులవారు అందజేయుటకు తీర్మానించడమైనది. అరిపోర్టు వెంటనే అచ్చువేయించి ఆంధ్రమహాసభ స్థాయిసంఘసభ్యులందరికి పంపుటకు శాశ్వతకార్యదర్శిగారికి అధికారమివ్వడమైనది.

(2) ఎమ్మిగనూరులో కొన్న ఖద్దరు వెంటనే అమ్మి వసూలయిన సొమ్ము ఆంధ్రమహాసభ రాయలసీమ ప్రొహిబిషన్ నివారణ నిధికి జమకట్టుటకు జనరల్ సెక్రటరీకి అధికారమివ్వడమైనది.

(3) టి. జి. తిమ్మయ్య చెట్టిగారికి కోశాధిపతి పంపిన రూ. 5000/- చెక్కు నిమిత్తమును బల్లారిజిల్లా రిలీఫ్ కమిటీవారి సూపర్ విజన్ క్రింద సదరు తిమ్మయ్య చెట్టిగారికి ఖద్దరు ఉత్పత్తికిగాను, పుపయోగపరచవలయును. శ్రీ టి. జి. తిమ్మయ్యగారిని బల్లారి ఫామిన్ రిలీఫ్ కమిటీ, తమ కమిటీ మెంబరుగా కో-ఆప్టు చేసుకోవలయునని కోరడమైనది

(4) చిత్తూరు జిల్లాకు యివ్వవలసిన సొమ్ము జిల్లా కమిటీ అధ్యక్షులగు శ్రీ టి. ఎన్. రామకృష్ణారెడ్డిగారికినీ, కడపజిల్లాకు ఫామిన్ రిలీఫ్‌కమిటీ అధ్యక్షురాలగు శ్రీమతి కె. రామసుబ్బమ్మగారికిని వెంటనే పంపుటకు తీర్మానించడమైనది.

(5) ఖద్దరు ఉత్పత్తి నిమిత్తమై ప్రత్యేకించబడిన రూ 20,000 ఇదివరలో పంపబడిన బల్లారిజిల్లా మినహా యితరజిల్లాలకు యీ క్రింద పేర్కొనబడిన జిల్లా ఫామిన్ రిలీఫ్‌కమిటీ అధ్యక్షులకు పంపుటకు తీర్మానించడమైనది.

అనంతపురం:- శ్రీ దొంతి భీమయ్యశెట్టి.
కడప:-శ్రీమతి రామసుబ్బమ్మ.
కర్నూలు:-శ్రీ రాజా వెదసుబ్బరాయశ్రేష్ఠి.
చిత్తూరు:- శ్రీ టి. ఎన్. రామకృష్ణారెడ్డి

సమితిలో కార్యవర్గ సంఘమువారు తీర్మానించిన ప్రకారం ఉత్పత్తి నిమిత్తమై ప్రత్యేకముగా సొమ్ము వసూలు చేయలేకపోయినను, వారి వారికి ఏర్పరచిన సొమ్ము ఉత్పత్తి నిమిత్తం ఖర్చుపెట్టవలెను.

(6) అనంతపురం స్థాయిసంఘమువారు ఏర్పాటుచేసిన తరువాత వసూలయిన మొత్తము యావత్తు అయిదు జిల్లాలవారికిన్ని సమానభాగములుగా విభజించి ఉచిత వస్త్ర సహాయమునకు ఆయాజిల్లాల ప్రొహిబిషన్ నివారణ సంఘఅధ్యక్షులకుపంప నిర్ణయించడమైనది.

బియ్యంధరలు వెంచబడినవి

మదరాసు, సెప్టెంబరు 20:—

తంజావూరు, మదురాలు, తిరుచునాపల్లిజిల్లాలందు ధాన్యప్రగరిష్టపుధరలు కొంచెం పెంచినచో ఎక్కువసరకు గ్రామమర్చేంజంగు ఆఫీసరు కొనుట సాధ్యమగునని తెలిసినది. కావున మదరాసుపడితో 24 పట్టణాలకు కలకలంకరువై పంటధాన్యమునకు 0-4-0 సంభారధాన్యమునకు 0-5-0 ధర పెంచుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. ఈధర పెంపకంయిప్పటినుండియింకో ఏడాదివరకు అమలుపరుచుదుంచుదుము. అమ్మేరయితుల సౌకర్యాన్నిబట్టి ప్రభుత్వోద్యోగి సరకును గ్రామంలో కొని, మిల్లువద్దగాని, రైల్వేస్టేషనువద్దకొని ఎక్కడైనను పుచ్చుకోవలెను. గ్రామాలలో కొన్నపుడు కొనేవారే గోనెలు తెచ్చుకోవాలి. రయితులు పస్లయిచేయరు. అని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

రాకపోకలు

శ్రీ వి. రామకృష్ణన్, ఐ. సి. యస్. గారు నిన్నసాయంత్రం బొంబాయిమీదుగా ఢిల్లీ వెళ్లిరి. డి. బి. జి. నారాయణస్వామి చెట్టిగారు కోయంబత్తూరునుండి నిన్న చెన్నపురికి తిరిగి వచ్చిరి.

చెన్నపురి ఆంధ్రమహాసభ

చెన్నపురి ఆంధ్రమహాసభా భవనంలో మంగళవారం 21 వ తేదీ సాయంత్రం 5 గంటలకు సర్ విజయా గారి సమక్షమున విజయనగరం వాస్తవ్యులు శ్రీ అయ్యగారి సోమేశ్వరరావుగారి వీణకచేరి జరుగును.

తిరుపతి గొడుగుల ఊరేగింపు

తిరుపతి గొడుగుల రేపు 21 వ తేదీని పెరంబూరు, వ్యాసరపాడి డివిజనులలో ఊరేగును.

ఎ. ఆర్. పి. పెట్టు

మదరాసులో 23 వ తేదీన ఉదయం 6 గం॥నుండి రాత్రి 8 గం॥లోగా ఒక ఆర్డ్ గంటసేపు ఎ. ఆర్. పి. పెట్టుకారకు శంఖు ఊదబడును.

జిల్లా మునసబు

శ్రీ బి. ఆర్. చలపతిరావుగారు జిల్లా మునసబుగ నియమింపబడిరి.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్ల కవరుసహా పంపుటకు రు 1/12/- సం॥ర ఫలితం నెలలవారీ రు 2.
పండిత సేమాని సోమేశంశర్మ, శ్రీకాకినాడ.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 20 —		1-0 గం.
పవరను 1-కి	(బోరు ధర)	52.4.0
పవరను 1-కి	(చిల్లర ధర)	52-8-0
పెట్లా బంగారు	(తులం)	74-4-0
పీమవెండి తులము 100-కి	(రేడి)	118-0-0
వెండి తులం 1-కి		1.3 0

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగరం, పురసవాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిన్యూచేయబడి చందావేయబడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము (30-6-48) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- లు నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవమీద వడ్డీ సాలుకు 2½% చొ॥న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
సెక్రటరీ.



బొంబాయిలోని "శసూన్ మిల్లుల" ఏజన్సీ మార్పు

రాజమండ్రి, ఆంధ్రా పేపరు మిల్సు కంపెనీ, మొదటి డిబెంచరు ట్రస్టీల యేజంట్లయిన కైతాన్ ఆప్టే అండ్ కంపెనీ ఫర్ము లో గొప్ప భాగస్వాములుగనున్న బొంబాయి, గనేష్‌నారాయన్ ఓంకార్మల్ ఫర్ము వారు, మరికొందరు మార్వారీ పారిశ్రామికప్రముఖులతో కలసి, బొంబాయి నగరములోగల ఇ. డి. శసూన్ యునైటెడ్ మిల్సు లిమిటెడ్ యొక్క మేనేజింగు ఏజన్సీని, ఇ. డి. శసూన్ అండ్ కంపెనీవారినుండి ఈ మధ్యను కొనియుండిరి.

సదరు లిమిటెడ్ కంపెనీలో జేకబ్ శసూన్ మిల్లు, ఇ.డి. శసూన్ మిల్లు, అలెగ్జాండరు మిల్లు, మాంచస్టర్ మిల్లు, రేచల్ శసూన్ మిల్లు, అను ఐదు కాటను మిల్లులును, ఇ. డి. శసూన్ టర్కీ రెడ్ డైవర్క్సును గలవు. ఈ మిల్లులలో **6,500** నేతమగ్గములును, **2,50,000** కదుళ్ళును గలవు. ఇండియాదేశపు పారిశ్రామిక చరిత్రలో మిక్కిలి పెద్ద బేరములలో ఇదియొకటియై యున్నది. బొంబాయిలోనున్న మొరార్జీ గోకుల్దాస్ స్పిన్నింగు వీవింగు కంపెనీయొక్క పరిపాలక, అమ్మకపు ఏజన్సీలయందు విశేష జోక్యమును, సదరు గనేష్‌నారాయన్ ఓంకార్మల్ ఫర్ము వారు **1934**-వ సంవత్సరమునుండియు కలిగియున్నారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Cheity Street, Madras